నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 29.5°
కనిష్ఠం 6.0°

నిర్మల్

శుక్రవారం 5, జనవరి 2018 ntnews.com ntnirmal.com పేజీలు : 16



పాఠశాలలో వంట గదిని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి



పసుపు సిరులు

- జిల్లాలో పెరిగిన సాగు విస్తీర్ణం
- దిగుబడులపై రైతుల ఆశలు
- మొదలైన తవ్వకాలు
- కొత్త వంగడంపై భారీ అంచనాలు
- ధర క్వింటాలు రూ. 8వేలపైనే!

పసుపు పంట అన్నదాతను ఆశలపల్లకీలో ఊరేగిస్తున్నది. గతంతో పోలిస్తే సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు దిగుబడులు ఆశించినస్థాయిలో వస్తాయని రైతులు ఆశతో ఉన్నారు. కొన్ని ప్రాంతాల్లో దుంపకుళ్లు తెగుళ్ల వేధించినప్పటికీ గతేడాదితో పోలిస్తే ఈ ఏడు పసుపు దిగుబడులు పెరిగే అవకాశం ఉందని వ్యవసాయశాఖాధికారులు చెబుతున్నారు. ఇప్పటికే జిల్లాలో పసుపు ఆకు కొమ్మలు కోస్తుండగా.. ఈ వారంలో పసుపు తవ్వకాలు మొదలయ్యే అవకాశం ఉంది. మార్కెట్ సౌకర్యం సరిగా లేని కారణంగా దళారులు కాస్తా రైతాంగంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నప్పటికీ... ఆయా గ్రామాలకు చెందిన రైతులు సమైక్యంగా తాము పండించిన పసుపును సమీపంలోని నిజామాబాద్ మార్కెట్‌కు, మహారాష్ట్రలోని సాంగ్లీ మార్కెట్‌కు తరలించి అమ్ముకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

-నిర్మల్ / నమస్తే తెలంగాణ

వివరాలు 3 లో...

'పది'లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

16

- ఉపాధ్యాయులు కార్యాచరణ అమలుచేయాలి
- విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలి
- కలెక్టర్ ప్రశాంతి

ఈ ఏడాది పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. గురువారం ఆమె నిర్మల్ మండలంలోని మంజులాపూర్ గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యా బోధన అంశాలను అడిగి తెలుసుకున్నారు. సిలబస్ పూర్తిపై ఆరా తీశారు. ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించి అన్ని విషయాల్లో విద్యార్థులు పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ఐసీడీఎస్ ద్వారా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలపై నిరంతరంగా పర్యవేక్షణ కొనసాగిస్తామని కలెక్టర్ అన్నారు.

-సోన్

ఆమెకే ఎందుకు..?

14

- కు.ని. శస్త్ర చికిత్సలతో ఆడవారికి కడుపు కోతలు
- వేసెక్టమీపై పురుషుల్లో కొరవడిన అవగాహన

కలెక్టర్ కార్యాలయ ఆస్తులు జప్తు

3

ఉత్సాహంగా 4కే రన్

16

- పాల్గొన్న సినీ నటుడు ప్రిన్స్
- హాజరైన విద్యార్థులు, యువకులు
- దస్తురాబాద్ నుంచి గొండుగూడ వరకు పరుగు

దస్తురాబాద్ మండలంలో గ్రామీణ్ సపోర్టు ఫౌండేషన్, దస్తురాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం 4కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు ప్రిన్స్ హాజరయ్యారు. రన్‌లో వందలాది మంది విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలో నూతన గ్రంథాలయాన్ని డీఈవో ప్రణీతతో కలిసి ప్రారంభించారు.

-కడెం



4కె రన్‌లో పాల్గొన్న సినీ నటుడు ప్రిన్స్

వాగులో పడి ఒకరు దుర్మరణం

తలమడుగు : మండలంలోని సుంకిడి గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న వాగులో బుధవారం ప్రమాదవశాత్తు పడి సందర్ల నర్సిములు(57) మృతి చెందాడని ఎస్సై సుబ్బారావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. సందర్ల నర్సిములు బుధవారం ఉదయం చేపలు పట్టడానికి వెళ్లి సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబీకులు ఆందోళన చెందారు. గురువారం ఉదయం వాగులో మృతదేహం తేలడంతో కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రమాదవశాత్తు వాగులో పడి మృతిచెందినట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

ఎక్సైజ్ ఉద్యోగులకు పురస్కారాలు

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : గుడుంబా, దేశీదారు నియంత్రణలో చురుకైన పాత్ర పోషించిన ఎక్సైజ్ ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. ఇచ్చోడ ఎక్సైజ్ ఎస్సై హన్మంత్‌రావు, హెడ్‌కానిస్టేబుల్ ముత్యం గురువారం రాష్ట్ర రాజధానిలోని హైదరాబాద్‌లో డైరెక్టర్ ఆఫ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్ అకున్ సబర్వాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాలను అందుకున్నారు. వీరికి ఎక్సైజ్ శాఖ అధికారులు, మినిస్టీరియల్ సిబ్బంది, పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

బైక్ తాకట్టు పెట్టుకోమని చెప్పి
హైటెక్ మోసం

కుంటాల : మండలంలోని అందకూర్ గ్రామంలో గురువారం హైటెక్ మోసం జరిగింది. గ్రామానికి చెందిన ఈసరి పోసాని అనే బీడీ కార్మికులు తన ఇంటి ముందు బీడీలు చూడుతూ ఉండగా.. ఓ గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై వచ్చాడు. తన స్నేహితుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడని, అత్యవసరంగా రూ. 5వేలు కావాలని నమ్మించాడు. రూ. 5వేల కోసం తన ద్విచక్రవాహనాన్ని ఉంచుకోవాలని సూచించడంతో సదరు వ్యక్తి మాటలను గుడ్డిగా నమ్మిన పోసాని అప్పనంగా రూ. 5వేలు ముట్టజెప్పింది. పోసాని ఇంట్లోకి వెళ్లగానే వ్యక్తి బైక్‌తో సహా ఉడాయించాడు. తాను మోసపోయానని గమనించిన పోసాని లబోదిబోమంది. ఎస్సై యూనీస్‌కు ఫిర్యాదు చేసింది. పోసాని అందించిన ప్రాథమిక వివరాల ప్రకారం.. పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితుడి కోసం గాలిస్తున్నారు.


సాంగ్వీలో ఒకరి ఆత్మహత్య



మోహన్ మృతదేహం

జైనథ్ : మండలంలోని సాంగ్వీ గ్రామానికి చెందిన చుక్కబొట్ల మోహన్(25) గురువారం క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పుల్లయ్య తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. ఏనుగు గంగారెడ్డి వద్ద మోహన్ పాలేరుగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో రోజువారీగా పనుల నిమిత్తం గురువారం ఉదయం ఇంట్లో నుంచి వెళ్లాడు. అప్పటికే అతడు క్రిమి సంహారక మందు తాగడంతో ఇంటి ముందర వేసిన చలి మంట వద్ద కుప్పకూలాడు. విషయం గమనించిన కుటుంబీకులు హుటాహుటిన ప్రైవేట్ వాహనంలో ఆదిలాబాద్‌లోని రిమ్స్ దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందాడు. అతడు ఏడాది నుంచి మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు బాధిత కుటుంబీకులు తెలిపినట్లు ఎస్సై వివరించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



పట్టుకున్న ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు ఇవే..

జైనథ్ : మండలం మీదుగా మూడు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు తహసీల్దార్ ప్రభాకర్ తెలిపారు. బేల మండలం నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను నిలిపి వేశారు. వారి వద్ద ఎలాంటి ధ్రువపత్రాలు లేకపోవడంతో జరిమానా విధించినట్లు తహసీల్దార్ తెలిపారు. మండలంలో అక్రమంగా ఇసుక, మైనింగ్ తవ్వకాలు చేపడితే సదరు వ్యక్తులపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం



ప్రమాదంలో కాలిపోయిన ఎస్సెస్సీ మెమో



షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోతున్న ఇల్లు

భైంసారూరల్ : మండలంలోని కోతుల్‌గాం గ్రామానికి చెందిన జైరాం ఇల్లు గురువారం షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. వివరాలు ఇలా ఉన్నాయి.. జైరాం అతడి కుటుంబీకులు ప్రతి రోజూ మాదిరిగా గురువారం ఉదయం తమ పొలానికి పనుల నిమిత్తం వెళ్లారు. ఉదయం వేళలో ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరగడంతో మంటలు వస్తువులకు వ్యాపించాయి. కొద్ది సేపటికి ఇంట్లో నుంచి పొగలు రావడంతో చుట్టు పక్కల వారు గమనించి జైరాంనకు సమాచారం అందించారు. అప్పటికే పూర్తిగా ఇంట్లో ఉన్న వస్తువులతో పాటు నిత్యావసర సరుకులు, విద్యకు సంబంధించి సర్టిఫికెట్లు, తులం బంగారం, 18 తులాల వెండి, రూ. 30వేల నగదు, రెండు క్వింటాళ్ల కందులు కాలిబూడిదయ్యాయి. జైరాం కుమారుడు ముత్యం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు ఉన్న సర్టిఫికెట్లు కాలిపోయాయని బాధితుడు తెలిపారు. విషయం తెలుసుకొన్న గ్రామస్తులు జైరాం కుటుంబీకులను పరామర్శించారు. వీఆర్వో రాజేశ్వర్ పంచనామా నిర్వహించారు. ప్రమాదంలో రూ. నాలుగు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని నివేదిక తయారు చేశారు. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం అందించాలని బాధితుడు జైరాం కోరాడు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



వాహనాలు తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : వాహన దారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలో పలు చౌక్‌లలో గురువారం స్పెషల్ డ్రైవ్ చేపట్టి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ.. ద్విచక్ర, ఇతర వాహనాలన్నింటికీ తప్పని సరిగా అర్హత, సామర్థ్యం పత్రాలు వెంట ఉండాలన్నారు. వాహనం నడిపే వారు డ్రైవింగ్ లైసెన్సును కూడా వెంట ఉంచుకోవాలని సూచించారు. తనిఖీల్లో పట్టుబడితే శాఖా పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలను నడుపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే లైసెన్సు రద్దుతో పాటు క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ విష్ణువారియర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టామన్నారు. ప్రతి రోజూ పట్టణంలో పలు కూడళ్ల వద్ద వాహనాల తనిఖీ చేపడుతున్నామని చెప్పారు.

ద్విచక్రవాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. తనిఖీల్లో సిబ్బంది రఘువీర్ సింగ్, సాగర్, అవినాశ్ తదితరులు ఉన్నారు.

7న ముస్లిం పర్సనల్ లా కమిటీ
బహిరంగ సభ

ఆదిలాబాద్ టౌన్ : ఆలిండియా ముస్లిం పర్సనల్ లా కమిటీ బహిరంగ సభను ఆదివారం జిల్లా కేంద్రంలోని చిల్కూరి లక్ష్మి గార్డెన్‌లో ఈనెల 7వ తేదీన నిర్వహిస్తున్నట్లు కమిటీ జిల్లా అధ్యక్ష, కన్వీనర్లు సయ్యద్ బషీర్ ఖాస్మీ మౌలానా, మహ్మద్ ఫారుక్ అహ్మద్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముస్లిం వ్యక్తిగత చట్టంలో ప్రభుత్వాల జోక్యాన్ని ఏ మాత్రం అంగీకరించమని అన్నారు. వ్యక్తిగత చట్టంలో ఎలాంటి మార్పులు ముస్లిం సమాజం సహించదని వివరించారు. త్రిపుల్ తలాఖ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చట్టంలో ముస్లిముల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. ఈ అంశంపై భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది వరకే చాందా(టి) ఈద్గా ధర్నాలో నిర్వహిస్తామని ప్రకటించారని, అనివార్య కారణాలతో మావల గ్రామ పంచాయతీలోని చిల్కూరి లక్ష్మి గార్డెన్‌లో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు ఈ సభ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ మార్పును గమనించాలని కోరారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా రాష్ట్ర చైర్మన్ అసాదొద్దీన్ ఓవైసీ, ఇతర జాతీయ కమిటీ నాయకులు, మౌలానా హాజరవుతారని అన్నారు. ముస్లిము మత పెద్దలు ఈ బహిరంగ సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. దీనికి ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ముస్లిములు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అబుబాకర్ మౌలానా, హాజీ యూనుస్, మౌలానా షాహిద్‌ఖాన్, సయ్యద్ ఖలీమ్, మోహ్మద్ రోహిత్, సలీమ్ ఉద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

మట్కా ఆడుతున్న ఇద్దరి అరెస్టు

నిర్మల్ క్రైం : జిల్లా కేంద్రంలో మట్కా ఆడుతున్న ఇద్దరు యువకులను పట్టుకున్నట్లు పట్టణ ఎస్సై బాలకృష్ణ తెలిపారు. పట్టణానికి చెందిన ఇఫ్తేకర్, ఇమ్రాన్ మట్కా ఆడుతున్న సమాచారం మేరకు దాడి చేసి పట్టుకొని వారి వద్ద నుంచి 3,900 రూపాయల నగదును స్వాధీనం చేసుకొన్నామన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మట్కా ఆడినా, దానికి ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువకులు చెడు వ్యసనాలకు లోను కావొద్దని సూచించారు.

కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

- బల్దియా చైర్‌పర్సన్ రంగినేని మనీష
- కార్మికులకు యూనిఫాంలు పంపిణీ



కార్మికురాలికి యూనిఫారాన్ని అందజేస్తున్న బల్దియా చైర్‌పర్సన్ రంగినేని మనీష

తెలంగాణచౌక్ :

పారిశుధ్య కార్మికులకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనీష అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు నూతనంగా వచ్చిన యూనిఫాంలను ఆమె గురువారం పంపిణీ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్మికులకు, వారి కుటుంబాలకు ఎలాంటి సమస్యలున్నా నేరుగా తనను సంప్రదించాలన్నారు. పారిశుధ్య విభాగం, వాటర్ సెక్షన్‌లో కార్మికులు చనిపోతే వారి పిల్లలకు ఉద్యోగం ఇచ్చి ఆదుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే ఇలా ముగ్గురికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. గతంలో కార్మికులకు నెల నెలా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు ప్రతి నెలా వేతనాలు అందిస్తున్నామనారు. రోడ్లు ఊడవడానికి చీపుర్లు లేకపోతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సొంత డబ్బులు ఖర్చు చేసి చీపుర్లు కొనుగోలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. తమకు అందుతున్న పీఎఫ్ ఎలా నమోదు చేసుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకురాగా ఆన్‌లైన్‌లో పీఎఫ్ వివరాలను నమోదు చేసేందుకు అధికారులు సహకరించాలన్నారు. కార్మికులు తప్పనిసరిగా యూనిఫారాలు ధరించాలన్నారు. యూనిఫాం ధరించకపోతే ఆ రోజు వేతనాన్ని కట్ చేస్తామని హెచ్చరించారు. రోడ్లపై చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో బల్దియా రాష్ట్రంలోనే ముందంజలో ఉందని, అదంతా కార్మికుల ఘనతేనని కితాబిచ్చారు. ఈనెల 8న పట్టణానికి కేంద్ర బృందం వస్తుందని.. ఈ విషయమై కార్మికులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం 236 యూనిఫారాలను కార్మికులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫారుఖ్ అహ్మద్, కమిషనర్ మారుతీ ప్రసాద్, ఈఈ వీరభద్రసింగ్, నవీన్, కార్మికులు పాల్గొన్నారు.

పసుపు సిరులు

నిర్మల్, నమస్తే తెలంగాణ: జిల్లాలో ఈ ఏడాది పసుపు పంటను గణనీయంగా సాగు చేశారు. సాధారణంగా పసుపు విస్తీర్ణం 17,635 ఎకరాల్లో సాగు చేయాల్సి ఉండగా... ఈ ఏడాది రైతులు అంచనాకు మించి 18,173 ఎకరాల్లో సాగు చేశారు. జిల్లాలోని లోకేశ్వరం, దిలావర్‌పూర్, సారంగాపూర్, నిర్మల్‌రూరల్, సోన్, లక్ష్మణచాంద, మామడ, కడెం, ఖానాపూర్ మండలాల్లో పసుపు పంటను సాగు చేశారు. ఆశించిన రీతిలో సకాలంలో విత్తనాలు వేయడం, వర్షాలు అనుకూలించడం, బోరుబావుల కింద సమస్య లేకుండా కరెంటు ద్వారా నీరు అందడం వంటి సానుకూల పరిస్థితుల్లో పసుపు పంట గణనీయంగా పెరిగింది. జిల్లావ్యాప్తంగా ఎక్కడ చూసినా పసుపు పంట ఏపుగా పెరిగిన పరిస్థితులే కన్పిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఎక్కువ వర్షపాతం కారణంగా దుంపకుళ్లు తెగుళ్లతో పసుపు పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఎక్కువగా సోన్, లక్ష్మణచాంద, నిర్మల్ రూరల్, మామడ మండలాల్లో ఈ దుంపతెగుళ్ల ప్రభావం ఎక్కువగా ఉందని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

మొదలైన పసుపు తవ్వకాలు...

పసుపుపై జిల్లా రైతులు విపరీతమైన ఆశలు పెంచుకుంటున్నారు. గతేడాదితో పోలిస్తే పసుపు దిగుబడులు ఎక్కువగా వచ్చే అవకాశాలు కన్పిస్తుండడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. ఈ ఏడాది తొలిసారిగా సాధారణ పసుపు వంగడం ఎర్ర గుంటూరు రకంకు తోడు కొన్ని ప్రాంతాల్లో ఏసీసీ79 వంగడాలను వినియోగించారు. కొత్త రకం వంగడం ఏసీసీ79 విపరీతంగా సాగు అయినట్లు రైతులు చెబుతున్నారు. ఈ రకానికి చీడ పీడలు లేకపోవడం, దుంపతెగుళ్లు సోకకపోవడం వంటి కారణాలతో ఈ పంట ఆశాజనకంగా ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. కేరళ ప్రాంతానికి చెందిన ఈ రకాన్ని రైతులు వచ్చే యేడాది కోసం ఎక్కువగా సేద్యం చేసేందుకు అవకాశం ఉండడంతో దిగుబడి పసుపును ఉడకబెట్టకుండా పచ్చి పసుపును విత్తన రూపంలోనే అమ్ముకునేందుకు రైతులు సిద్ధపడుతున్నారు. పసుపునకు క్వింటాలు ధర ఇప్పుడే రూ. 5 వేల నుంచి రూ.6వేల వరకు పలుకుతుండటంతో రైతులు విత్తన రూపంలోనే అమ్ముకునేందుకు ఆసక్తిని చూపుతున్నారు.ఇతర రకాలకు చెందిన పసుపును రైతులు తవ్వి ఉడకబెట్టేందుకు సన్నద్ధమవుతున్నారు. వచ్చే వారంలో జిల్లావ్యాప్తంగా పసుపు తవ్వకాలు ఊపందుకోనున్నాయి. గతేడాది మార్కెట్లో పసుపు ధర క్వింటాలు రూ. మూడున్నర వేల నుంచి రూ. 6వేల దాకా పలికింది. ప్రస్తుతం మార్కెట్లో పసుపు ధర రూ. 8వేల నుంచి 9వేల వరకు ఉండే అవకాశం కన్పిస్తున్నది.



మార్కెట్ లేక అవస్థలు... దళారులతో దడ...

ఈ ఏడాది పసుపు రైతును దిగుబడులు పూర్తిస్థాయిలో ఆదుకునే పరిస్థితులు కన్పిస్తున్నాయి. పసుపు తవ్వకాల అనంతరం ఉడికించి ఆరబెట్టే సమయంలో దళారులు రైతాంగాన్ని కమ్మేసే పరిస్థితులు ఉన్నాయని ఆందోళన చెందుతున్నారు. జిల్లా కేంద్రంతో పాటు భైంసా, ఖానాపూర్ మార్కెట్లో పసుపు కొనుగోలు కేంద్రాలు లేవు. పసుపు కొనుగోళ్లకు సంబంధించిన నిర్ణయాత్మక పాత్ర కేంద్రానిదే అయినందున రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దళారులను నియంత్రించలేకపోతున్నది. పసుపుకు మద్దతు ధరను కేంద్రం ప్రకటించలేదు. ప్రస్తుత మార్కెట్‌ను బట్టి వ్యాపారులు ప్రకటించిన ధరలే అంతిమంగా మారనున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం పసుపు పంటకు మంచి ధరను ఉన్నప్పటికి కొనుగోళ్ల సమయం నాటికి పరిస్థితుల్లో మార్పులు ఉంటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల నుంచి పసుపును దొడ్డిదారిన దళారులు కొనుగోలు చేసి కోల్డ్ స్టోరేజీలకు తరలించే అవకాశం ఉందని కలవరపడుతుంది. నిజామాబాద్ పసుపు మార్కెట్లో దళారులను స్థిరంగా ఉంచగలిగితే రైతులు సాధించిన దిగుబడులను చివరిదాకా ఆ మార్కెట్‌కు వెళ్లి అమ్ముకునేందుకు అవకాశం ఉంటుంది. జిల్లాలో ఎక్కడ కూడా పసుపు కొనుగోలు కేంద్రాలు లేకపోవడం... పొరుగున ఉన్న నిజామాబాద్ మార్కెట్, మహారాష్ట్రలోని సాంగ్లీ మార్కెట్‌పైనే రైతులు ఆధారపడే పరిస్థితులు ఉన్నాయి. మార్కెట్ అసౌకర్యాన్ని అధికార యంత్రాంగం రైతుల పక్షాన అధిగమించేలా చర్యలు తీసుకోవడంతో పాటు దళారుల పాత్రను కట్టడి చేయగలిగితే అన్నదాతకు పసుపు పంట పసిడిని చేతికందిస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కొత్త వంగడంతో లబ్ధి పొందాను...



ఈ ఏడాది ఏసీసీ 79 రకం పసుపు వంగడం తీసుకొచ్చి సాగు చేశాను. దుంపకుళ్లు తెగుళ్లు, ఇతర చీడ పీడలు అసలే సోకలేదు. దీంతో పంట గణనీయంగా వచ్చే అవకాశం ఉన్నది. గతంతో పోలిస్తే రెండింతల పసుపు చేతికొస్తున్నది. కొత్త వంగడం ఉడకబెట్టే పరిస్థితి కూడా లేదు. రైతులు దాన్ని విత్తనంగా కొనుగోలు చేసేందుకు వెంట పడుతున్నారు. వ్యవసాయశాఖ అందించిన మెళకువలతో తాను చేసిన సేద్యానికి పసుపు పూర్తిస్థాయిలో భరోసానిచ్చింది.

–వేణుగోపాల్, రైతు, మేడిపెల్లి

సాగు విస్తీర్ణం పెరిగింది...



పసుపు సాగు విస్తీర్ణం ఈ సారి 15శాతం పెరిగింది. ప్రత్యామ్నాయ పంటల కింద రైతులు పసుపు వైపు మొగ్గ చూపారు. దిగుబడులు భారీగా వచ్చే అవకాశం ఉంది. మరో వారంల్లో పసుపు పంట కోతలు, తవ్వకాలు మొదలవుతాయి. రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు తమవంతు సహకారం అందిస్తాం. దళారులను ఆశ్రయించకుండా రైతులు మార్కెట్‌కు వెళ్లి పసుపును అమ్ముకుంటే లాభసాటిగా ఉంటుంది.

– మంగ్లారపు ప్రవీణ్,
జిల్లా వ్యవసాయ సాంకేతిక అధికారి

అంధులకు సంక్షేమ పథకాలు అందిస్తాం..

నిర్మల్ టౌన్: తెలంగాణ ప్రభుత్వం అంధుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలు వారికి అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖాధికారిణి విజయలక్ష్మి అన్నారు. అంధుల ఆశా జ్యోతి లూయిస్‌బ్రెయిలీ 209 జయంతిని గురువారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సక్షమ్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఉమ్మడిగా ఈ జయంతి వేడుకలను నిర్వహించింది. ముందుగా పలువురు అంధ కళాకారులు పాటలు పడగా ముథోల్‌కు చెందిన విద్యార్థినులు నృత్య ప్రదర్శననిచ్చారు. అనంతరం సక్షమ్ రాష్ట్ర అధ్యక్షుడు వేదప్రకాశ్‌తో పాటు దివ్యాంగుల సంక్షేమాధికారిణి విజయలక్ష్మి మాట్లాడారు. లూయిస్ బ్రెయిలీ రూపొందించిన బ్రెయిలీ లిపి కారణంగా అనేక మంది అంధులు ఉన్నత ఉద్యోగాలు పొందుతున్నారని అన్నారు. కనిపించని దైవం కన్నా చూపులేని వారికి వారధి కట్టిన బ్రెయిలీ మహనీయుడన్నారు. సక్షమ్ సంస్థ ఆధ్వర్యంలో అంధుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణాకర్, గౌరవ అధ్యక్షుడు విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కృష్ణంరాజు, నిర్వాహకులు అశోక్, సుభాష్, సట్టి సాయన్న, శంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు అంధ ఉద్యోగులను, విద్యార్థులను ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు.



బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అటవీ భూములను పరిశీలించిన డీఎఫ్‌వో



మ్యాప్‌ను పరిశీలిస్తున్న డీఎఫ్‌వో దామోదర్‌రెడ్డి

నర్సాపూర్ (జి): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అటవీ, పర్యావరణశాఖ అనుమతులు ఇవ్వడంతో గురువారం జిల్లా అటవీశాఖ అధికారి దామోదర్‌రెడ్డి నర్సాపూర్ (జి) సెక్షన్ పరిధిలో కెనాల్ కింద పోతున్న అటవీ భూములను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం కెనాల్ నిర్మాణానికి జిల్లావ్యాప్తంగా 322.5574 హెక్టార్ల అటవీ భూములు పోతున్నాయని తెలిపారు. నర్సాపూర్ సెక్షన్ కింద 5.4 కిలోమీటర్ల కెనాల్ నిర్మాణానికి 51.05 హెక్టార్ల అటవీ భూములను కెనాల్ నిర్మాణానికి అందజేస్తున్నట్లు చెప్పారు. అటవీ భూములకు సంబంధించి సరిహద్దులు ఏర్పాటు చేసిన తర్వాత ప్రాజెక్టు పనులు ప్రారంభం చేసుకోవచ్చని ఇరిగేషన్ డీఈ నరేశ్‌కు సూచించారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా పోతన్న అటవీ భూములకు బదులు ప్రభుత్వం అడవుల పెంపకానికి ఇతర భూములను అందిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎఫ్ఆర్‌వోలు ఇదాయత్‌అలీఖాన్, సమ్మిరెడ్డి, డీఆర్‌వో వాణి, బీట్ ఆఫీసర్ అనుపమ ఉన్నారు.

కలెక్టర్ కార్యాలయ ఆస్తులు జప్తు

నిర్మల్ టౌన్: జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఆస్తులను గురువారం కోర్టు సిబ్బంది జప్తు చేశారు. 2000 సంవత్సరంలో జిల్లాలోని లక్ష్మణచాంద మండలం పొట్‌పెల్లి గ్రామంలో సరస్వతి కెనాల్ నిర్మించగా... పలువురు రైతులు తమ విలువైన భూములను కోల్పోయారు. గ్రామానికి చెందిన అన్నరం గంగారాం తమ భూములు తీసుకున్నప్పటికీ నష్టపరిహారం ఇవ్వకపోవడంతో కోర్టులో కేసు వేశారు. ఈ మేరకు కోర్టు 2007లో తీర్పు చెప్పి రూ. 11.35లక్షల చెల్లించాలని ఆదేశించింది. నష్టపరిహారం చెల్లించకపోవడంతో నిర్మల్ సీనియర్ సివిల్ జడ్జి సంతోష్ కుమార్ ఆస్తులు జప్తు చేయాలని ఆదేశించడంతో కలెక్టర్ కార్యాలయంలోని బీరువాలను తీసుకెళ్లారు.



బీరువాలను కోర్టుకు తీసుకెళ్తున్న అధికారులు

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

లోకేశ్వరం : గ్రామ పంచాయతీల్లోని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని మన్మథ్, పంచగుడి, జోహర్ పూర్ గ్రామ పంచాయతీలను తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీల నిధుల వివరాలు, చేపట్టిన కార్యక్రమాల వివరాలను సర్పంచులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛ గ్రామాలుగా మార్చేందుకు ప్రతి కుటుంబ మరుగుదొడ్లు నిర్మించుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలు జీపీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం మన్మథ్‌లో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట ఈవోపీఆర్డీ గంగాధర్, సర్పంచులు గుడిసెల వజ్రా శంకర్ గౌడ్, జీవని గంగాధర్, దడిగే రాజేశ్వర్ ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డీపీవో శ్రీనివాస్

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

జిల్లా వైద్యాధికారి జలపతినాయక్

భైంసా, నమస్తే తెలంగాణ : గ్రామీణ ప్రాంతాల్లోని రోగులకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారి జలపతినాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలోని డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ దవాఖానలకు వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. రోగులకు కావాల్సిన మందులు దవాఖానలో ఉన్నాయని తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెండేళ్లలోపు చిన్నారులు అనారోగ్యంతో బాధ పడి మరణించిన పిల్లల సంఖ్య, గర్భిణులు, మృతి చెందిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాటికి గల కారణాలను ఏమిటని ఏఎన్ఎంలను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో మురళీకృష్ణ, ఏరియా దవాఖాన సిబ్బంది ఉన్నారు.

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



లబిధదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో విలాస్‌కుమార్‌గౌడ్

కడెం : ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో విలాస్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం కడెంలోని ఐహెచ్‌హెచ్‌ఎల్ కింద మరుగుదొడ్లు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 12 వేల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మరుగుదొడ్లు నిర్మాణం చేసుకోక నేటికీ అనేక మంది బహిరంగ మల విసర్జన చేస్తున్నారన్నారు. దీంతో అనేక రోగాలు వచ్చి ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ. 12 వేలను అందిస్తోందన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, ఈజీఎస్ సిబ్బంది, పాలకవర్గ సిబ్బంది ద్వారా ప్రజలకు వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్మాణం చేసుకున్న వారికి సాంకేతిక కారణాల వల్ల బిల్లులు ఆలస్యం అవుతున్నాయని, త్వరలోనే బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీలత, సర్పంచ్ చిట్యాల చిన్నయ్య, ఎంపీటీసీ జాడి గంగాధర్, నాయకుడు గంగారాంనాయక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కదిలి ఆలయంలో కొబ్బరి కాయల వేలం

దిలావర్‌పూర్: మండంలోని కదిలి పాపహరేశ్వర ఆలయంలో గురువారం కొబ్బరి కాయలు, కిరాణా దుకాణానికి దేవదాయ శాఖ అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. కొబ్బరి కాయలకు రూ.లక్షా 31వేయి, కిరాణా దుకాణాన్ని రూ.95వేలకు గత సంవత్సరం టెండరు దక్కించుకున్న వ్యక్తే తీసుకున్నట్లు ఆలయ ఈవో టి.నారాయణ తెలిపారు. గత ఏడాది కంటే రూ. 6 వేల అదనంగా పలికినట్లు చెప్పారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ రంగు రవికిషన్ గౌడ్, ఆలయ చైర్మన్ సంబాజీపటేల్, క్లర్క్ కేశవులు, ధర్మకర్తలు నాగభూషణ్, దత్తురాం పటేల్, సర్పంచి వసుంధర భుజంగ్‌రావు, పండితులు తదితరులున్నారు

నేడు జిల్లా కమిటీ ఎన్నిక

నిర్మల్ టౌన్: నిర్మల్ బిల్డర్స్, పెయింటర్స్ అసోసియేషన్ 2018 జిల్లా కమిటీ ఎన్నికలను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా నాయకుడు మోహన్ గురువారం ఒక ప్రకనటలో తెలిపారు. పట్టణంలోని సోఫినగర్ పెట్రోల్‌బంకు కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించి కొత్త కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలకు చెందిన బిల్డింగ్ పెయింటర్స్ హాజరుకావాలని కోరారు.

ఆశ కార్యకర్తలకు పారితోషికం చెల్లించాలి

నిర్మల్ టౌన్: ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలకు ప్రతినెలా ప్రభుత్వం పారితోషికాన్ని అందజేయాలని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ద్యావతి సరస్వతి అన్నారు. గురువారం నిర్మల్‌లో జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ వైద్యశాఖలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రతినెలా పారితోషికాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుశీల, చంద్రకళ, శారద పాల్గొన్నారు.

సమావేశానికి సకాలంలో హాజరుకండి

లక్ష్మణచాంద: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించే సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో శకుంతల గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు మండంలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలని కోరారు.

వినతిపత్రం అందజేత

సోన్: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో గురువారం డిప్యూటీ తహసీల్దార్ పంచపూలకు ఆదివాసీ నాయకుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. లంబాడీ సామాజిక వర్గ కులానికి చట్టబద్ధత లేదని, లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, ధ్రువీకరణపత్రాలు జారీ చేయవద్దని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో నాయక్‌పోడ్ జిల్లా ఉపాధ్యక్షుడు అర్జుం లింగన్న, మండల అధ్యక్షుడు సుంకరి సాయన్న, ప్రధాన కార్యదర్శి రాచర్ల నరేశ్, ఉపాధ్యక్షులు నాగన్న, సుంకరి సుధాకర్, సుంచు సాయన్న, నారి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయక్‌పోడ్ సంఘం సభ్యులు

ఎస్సీ వర్గీకరణకు సర్కారు సహకరించాలి

ఖానాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శనిగారపు కమలాకర్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు గురువారం తహసీల్దార్ నరేందర్‌కు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. మందకృష్ణ మాదిగ వర్గీకరణ కోసం చేస్తున్న ఆందోళనను పోలీసులు భగ్నం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు చెట్‌పెల్లి గణేశ్, వెంకటేశ్, జన్నారపు ప్రవీణ్, కోరుట్ల ఆనంద్, అరవింద్, కొందూరి నరేశ్, రాములు, వంశీ పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

అటవీశాఖ యూనియన్ డైరీ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖానాపూర్: ఖానాపూర్ అటవీశాఖ రేంజ్ కార్యాలయంలో గురువారం సాయంత్రం జూనియర్ ఫారెస్ట్ అఫీషియల్స్ 2018 సంవత్సరానికి సంబంధించిన డైరీలను, క్యాలెండర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఖదీర్, ప్రధాన కార్యదర్శి అభిషేక్‌రాజు, నాయకులు జితేందర్, శంకర్ రావు, ఖానాపూర్ ప్రాంత నాయకులు రాజేశ్వర్, ఏ. రవీందర్, సాంబయ్య, నరేందర్, ప్రకాశ్, లాలునాయక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

లంబాడీల కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలి

దస్తురాబాద్ (కడెం) : రాష్ట్రంలో లంబాడి కులానికి చట్టబద్ధత లేని ఎస్టీ గుర్తింపు హోదాను రద్దు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) నాయకులు డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ కలీంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...లంబాడీలకు ఇస్తున్న ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు, ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలను నిలిపివేసి గోండులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) జిల్లా ప్రధాన కార్యదర్శి మెస్రం సుంగు, నాయకులు తొడుసం కిరణ్‌కుమార్, మెస్రం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కలీంకు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రాము

ఖానాపూర్: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు రాము అన్నారు. గురువారం పాతయెల్లాపూర్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవలే ప్రభుత్వం ప్రైవేటు విద్యా సంస్థలు ప్రొఫెసర్ తిరుమల రావు కమిషన్ సూచించిన సిఫార్సుల మేరకు 10 శాతం ఫీజులు పెంచుకోవచ్చనడం విచారకరమన్నారు. ఇదివరకే ప్రైవేటు విద్యారంగంలో అత్యధిక ఫీసులు వసూలు చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా కేజీ టు పీజీ విద్యను అందరికీ అందేలా చూడాలని కోరారు. వసతి గృహాల్లో కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, ఫీజు రీయింబర్స్‌మెంటును విడుదల చేయాలని, ఖానాపూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, విద్యాశాఖలో పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి సునారికారి రాజేశ్, నాయకులు కే. సురేశ్, రాహుల్, సీతారాం, డివిజన్ నాయకులు ఎం. జేవింద్, రాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకు నిర్మించారు సరఫరా మరిచారు



పద్మావతినగర్‌లో వృథాగా ఉన్న మినీ ట్యాంకు

ఖానాపూర్: ఖానాపూర్‌లోని పద్మావతీనగర్ భీమన్నబోరు వీధిలో గ్రామపంచాయతీ వారు నిర్మించిన మినీ ట్యాంకు నీటి సరఫరా లేక నిరుపయోగంగా పడిఉంది. రూ. లక్ష ఖర్చుచేసి ఈ ట్యాంకు నిర్మించారు. ఈ వీధిలో తాగునీటి కొరత ఉంది. గ్రామపంచాయతీ అధికారులు ఈ ట్యాంకుకు నీటిని ఫీడింగ్ చేయకపోవడంతో నిరుపయోగంగా పడి ఉంది. పంచాయతీ అధికారుల చుట్టు ఎన్నిసార్లు తిరిగినా వారు పట్టించుకోవడం లేదని భీమన్నబోరు వీధి ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈవోపీఆర్డీ ఈ విషయంలో జోక్యం చేసుకొని మినీ ట్యాంకుకు పైప్ లైన్ అమర్చాలని, ట్యాంకులో నీటిని నింపి ప్రజలకు తాగునీటిని సరఫరా చేయాలని భీమన్న బోరు వీధి వాసులు కోరుతున్నారు.

యాచకులకు దుప్పట్ల పంపిణీ



యాచకులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న శ్రీ సాయి చిట్టి మహిళా సభ్యులు

నిర్మల్ కల్చరల్ : పట్టణంలోని గండిరామన్న దత్తసాయి ఆలయంలో శ్రీ సాయి చిట్టి మహిళా సభ్యుల ఆధ్వర్యంలో యాచకులకు పండ్లు, దుప్పట్లను గురువారం పంపిణీ చేశారు. గండిరామన్న ఆలయంలో ప్రతి రోజు భిక్షాటన చేస్తున్న వీరికి చలి నుంచి కాపాడుకునేందుకు ఉదారంగా దుప్పట్లను అందించినట్లు చిట్టి సభ్యులు తెలిపారు. అంతకు ముందు ఆలయంలో పూజలు నిర్వహించి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

పీవోఎస్‌లపై అవగాహన

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో గురువారం ఫర్టిలైజర్ డీలర్లకు పీవోఎస్ యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించారు. మండలంలో రసాయన ఎరువులను విక్రయిస్తున్న డీలర్లకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆధార్ ఆదారంగా పనిచేసే పీవోఎస్ యంత్రాలను అందించారు. అనంతరం వారికి వాటి వినియోగంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీలర్ తప్పనిసరిగా పీవోఎస్ యంత్రాన్ని వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో వీణ, ఎన్‌సీఎఫ్ కంపెనీ ఉద్యోగి సత్యనారాయణ, ఏఈవో పతిత్ర, మండలంలోని ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

డివైడర్లకు మరమ్మతులు



మరమ్మతులు చేస్తున్న దృశ్యం

నిర్మల్ క్రైం : జిల్లా కేంద్రంలోని మయూరి, సుధా హోటల్ తదితర చోట్ల జాతీయ రహదారి మధ్యలో డివైడర్లను తొలగించిన నేపథ్యంలో ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం మరమ్మతులు చేయించారు. రోడ్డు మధ్యలో డివైడర్‌లు కూలిన ప్రాంతాలను గుర్తించి మరమ్మతులు చేపట్టారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా డివైడర్లకు మరమ్మతులు చేయిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ముథోల్

ntnews.com ntnirmal.com

కుంటాలలో గీతా యజ్ఞం



గీతా పారాయణంలో మహిళలు

కుంటాల : మండలంలోని శ్రీరామకృష్ణ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో గురువారం భగవద్గీత యజ్ఞం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో సామూహిక భగవద్గీత పారాయణంలో పాల్గొని 18 అధ్యాయనాలను పూర్తి చేశారు.సామూహిక యజ్ఞంతో పాటు పూర్ణాహుతి, ప్రసాద వితరణ, అన్నదానం ఏర్పాటు చేశారు. వేద పండితులు మోనాజీ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



కృష్ణకు చెక్కును అందజేస్తున్న రమాదేవి

తానూర్ : మండలంలోని వడ్గాం గ్రామానికి చెందిన సూత్రావే కృష్ణ అనే వ్యక్తి ఆరు నెలల క్రితం హైదరాబాద్‌లోని కిమ్స్ దవాఖానలో గుండె ఆపరేషన్ చేయించుకున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో కృష్ణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా.. రూ. 60వేలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి కృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలాజీ, హంగిర్గా సొసైటీ డైరెక్టర్ గోవిందరావు, మాజీ సర్పంచి చక్రధర్ పటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

భైంసాకు 'భగీరథ'



మిషన్ భగీరథ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, వైస్ చైర్మన్ (ఫైల్)

- గడప గడపకు నీటి సరఫరాకు రూ. 44.64 కోట్లు
- జూన్ నాటికి పూర్తి చేసేందుకు చర్యలు

భైంసా, నమస్తే తెలంగాణ : భైంసాలో గడప గడపకు తాగునీరు అందించేందుకు పట్టణంలో రూ. 44.64 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులు ఈ నెల 4న లాంఛనంగా ప్రారంభమయ్యాయి. 45 లక్షల లీటర్ల నీటిని తరలించే ఈ బృహత్తర పథకం ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి కానుండడంతో పట్టణ వాసులకు తాగునీటి సమస్య నుంచి శాశ్వత విముక్తి లభించనుంది.

గడప గడపకు తాగునీరు అందించేందుకు భైంసాకు భగీరథుడు వచ్చాడు. రూ. 44.64కోట్లతో చేపడుతున్న పనులు గత నెల 4న లాంఛనంగా ప్రారంభమై 45లక్షల లీటర్ల నీటిని తరలించేందుకు చేపడుతున్న ఈ పనులు ఈ సంవత్సరం జూన్ నాటికి పూర్తి కానున్నాయి. తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న భైంసా పట్టణానికి మంచి రోజులు వచ్చాయి. మిషన్ భగరీథ పథకంతో తాగునీటి కరువు తీరనుంది. ఈ పథకానికి సంబంధించిన గతేడాది సర్వే పూర్తయ్యింది. అయితే ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం ఆలస్యం కావడంతో పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్ కలిసి మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేయడంతో హుటాహుటిన 4వ తేదీన పనులు ప్రారంభమయ్యాయి.

రూ. 44.64కోట్లతో పనులు...

మిషన్ భగీరథ పనులను రూ. 44.64 కోట్లతో చేపడుతున్నారు. ఈ పథకంలో భాగంగా పట్టణంలో 45 లక్షల లీటర్ల సామర్థ్యం ఉన్న నీటి ట్యాంకులను నిర్మించనున్నారు. కొంచపాడ్ గుట్ట వద్ద 15లక్షల లీటర్ల నీటి ట్యాంకు, నర్సింహానగర్‌లో 5లక్షల లీటర్ల నీటి ట్యాంకు, నయాబాదీలో 15లక్షల లీటర్ల నీటి ట్యాంకు, 10లక్షల లీటర్ల నీటి సామర్థ్యం ఉన్న ట్యాంకులను నిర్మిస్తున్నారు. గ్రౌండ్ లెవల్ రిజర్వాయర్‌లను నిర్మించి అక్కడి నుంచి మోటార్ల ద్వారా పట్టణంలోని గోపాల్‌నగర్, రాజీవ్‌నగర్, నర్సింహా నగర్, మునీమ్ కాలనీ, గణేశ్‌నగర్, కిసాన్‌గల్లీతో పాటు తదితర కాలనీలకు నీటిని అందించనున్నారు.

దూర దృష్టితో మిషన్ భగీరథ పనులు...

భవిష్యత్తులో తాగునీటి సమస్యలనేవి రాకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేస్తున్నారు. సీఎం సంకల్పానికి అనుగుణంగా సంబంధిత శాఖ అధికారులు ఈ మేరకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. వచ్చే 2048 సంవత్సరం నాటికి ఉండే జనాభాకు అనుగుణంగా ప్రస్తుతం మిషన్ భగీరథ పనులు జరుగుతున్నాయి.

తాగునీటి సమస్యకు చెక్...

పట్టణ వాసులు ప్రధానంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య వేసవిలో కాకుండా వర్షాకాలంలోనూ ఇక్కడ తాగునీటి సమస్యలు శర మామూలే. పట్టణ వ్యాప్తంగా 15వేల వరకు నల్లా కనెక్షన్‌లు ఉండగా.. 100 స్కీమ్ బోర్ల ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. అయినా రాజీవ్‌నగర్, నర్సింహానగర్, మునీమ్ కాలనీ, పిప్రి కాలనీలలో నీటి సమస్య ఎక్కువగా ఉండడంతో తాగునీటి కష్టాలు ఏర్పడేవి. ఈ పనులు పూర్తయితే తాగునీటి కష్టాలు తీరిపోతుందని, ఈ సమస్య పూర్తి స్థాయిలో విముక్తి కలుగనుంది.

జీవితాంతం గుర్తుంచుకునే పథకం...



ప్రజలు జీవితాంతం గుర్తుంచుకునే పథకం మిషన్ భగీరథ. గడప గడపకు తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న ఈ బృహత్తర పథకానికి అన్ని వర్గాల నుంచి విశేష స్పందన వస్తుంది. పట్టణంలో ఏళ్ల తరబడిగా నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

– జాబీర్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్, భైంసా

పార్టీ బలోపేతానికి కృషి



శేఖర్‌ను సత్కరిస్తున్న బీజేపీ నాయకులు

కుభీర్: మండలంలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని పలువురు బీజేపీ నాయకులు అన్నారు. గురువారం కుభీరులోని శివ సాయి ఆలయంలో ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన గంగాశేఖర్‌ను స్థానిక నాయకులు సత్కరించి స్వీట్లు తినిపించారు. సింగారం లక్ష్మణ్, ఉస్మాన్‌ఖాన్, మల్లేశ్, పోశెట్టి, గణేశ్ తదితరులున్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కుభీర్: పీఆర్టీయూ రూపొందించిన 2018 సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. కుభీర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గడ్పాలే దత్తాత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా, మండ ల నాయకులు క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఉపాధ్యాయులకు అందజేశారు. హెచ్‌ఎం దొంతుల సురేశ్, టీటీజేఏసీ మండలాధ్యక్షుడు వడ్నం నాగేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి ప్యాట లక్ష్మణ్, మాలింగి పోశెట్టి, సాయినాథ్, నారల్‌వార్, కొట్టె హన్మాండ్లు, ప్రవీణ్, గౌతం, పోశెట్టి, ఉమారాణి ఉన్నారు.

ఆకర్షిస్తున్న బ్యాటరీ ఆటో



బ్యాటరీతో నడిచే ఆటో



భైంసా, నమస్తే తెలంగాణ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్య రహిత సమాజంగా మార్చేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే.. ఇందులో భాగంగానే ఓ కంపెనీ డిజిల్, పెట్రోల్ లేకుండా బ్యాటరీ సహాయంతో నడిచే ఆటోను అందుబాటులోకి తీసుకువచ్చింది. మొదట్లో హైదరాబాద్‌తో పాటు పెద్ద నగరాల్లో నడిచిన ఈ ఆటో భైంసా పట్టణానికి వచ్చింది. ఈ ఆటోను భైంసా పట్టణానికి చెందిన సోను అనే వ్యక్తి కొనుగోలు చేసి తీసుకు వచ్చాడు. ఆరు గంటల పాటు బ్యాటరీ చార్జింగ్ చేస్తే ఈ ఆటో వంద కిలోమీటర్ల ప్రయాణం చేసే సదుపాయం కల్పించారు. టూ వీలర్ హైండీల్‌తో వెనుక భాగంలో ప్రయాణికులు కూర్చునే అవకాశం కల్పించారు. సుమారు నలుగురు ప్రయాణికులు ఈ ఆటోలో ప్రయాణించవచ్చు. ఈ ఆటోను పట్టణ ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. భైంసాకు కాలుష్య రహితంగా మార్చేందుకు వాహనాల యాజమానులు ఇలాంటి ఆటోలు తీసుకువస్తే ఎంతో ఉపయోగపడుతుందంటున్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

లోకేశ్వరం : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు లోకేశ్వరం సర్పంచి మెండే శ్రీకళ శ్రీధర్ కూతురు మధురిమ జ్ఞాపకార్థం అందజేసిన పరీక్ష వస్తు సామగ్రిని ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్న తనం నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి చదువాలన్నారు. మధురిమ మృతి చెందడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనుసూయ, నాయకులు శ్రీధర్, మెండే వెంకటరమణ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రధానితోనే దేశ అభివృద్ధి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రమాదేవి

భైంసా, నమస్తే తెలంగాణ : పట్టణంలోని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి నివాసంలో ముథోల్ మండలం కిర్గుల్ (బీ) గ్రామానికి చెందిన సంజీవ్‌రెడ్డి, డాక్టర్ వెంకట్‌రెడ్డి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. ఆయన చేస్తున్న అభివృద్ధి పనులను చూసే బీజేపీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. అనంతరం వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీసులకు అవార్డులు



అవార్డులు అందుకున్న ఎక్సైజ్ పోలీసులు

నిర్మల్ క్రైం : జిల్లాలో గుడంబా నియంత్రణకు కృషి చేసిన ఎక్సైజ్ పోలీసులకు గురువారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకుల్ సబర్వాల్ అవార్డులను అందజేశారు. జిల్లా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పని చేస్తున్న ఎస్సై బాలకిషన్, హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ సుదాం, భీంరావు అవార్డులను అందుకున్నారు. వీరిని ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ అభినందించారు.

నీలాయిపేట్‌లో 'నేను సైతం'



ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

సోన్: రాష్ట్ర డీజీపీ దినేశ్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్మల్ మండలంలోని నీలాయిపేట్ నుంచి అనంతపేట్ రోడ్డు వెంబడి గురువారం రూరల్ ఎస్సై సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో 'నేను –సైతం' కార్యక్రమాన్ని నిర్వహించారు. యువజన సంఘాలు, గ్రామస్తులతో కలిసి వివిధ వార్డుల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విలాస్‌కుమార్, మేడిపెల్లి అటోస్టాండ్ అధ్యక్షుడు పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పరిశీల కమిటీ సభ్యుల పరిశీలన

సోన్: నిర్మల్ మండలంలోని మంజులాపూర్ జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర పరిశీలన కమిటీ సభ్యులు చంద్రశేఖర్, కృష్ణమూర్తి గురువారం పరిశీలించారు. విద్యాబోధన అంశాలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి విద్య ప్రమాణాలు పెంచేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుడుంబా రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్
- గుడుంబా ఆధారిత కుటుంబాలకు పునరావాసం



కడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేఖానాయక్

కడెం : గుడుంబ రహిత సమాజాన్ని నిర్మిద్దామని, ప్రజలు గుడుంబాకు బానిసలు కాకుండా ఉన్నతమైన జీవనాన్ని పొందాలని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో గుడుంబా ఆధారిత కుటుంబానికి అబ్కారీ శాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి గుడుంబా ఆధారిత కుటుంబాల పునరావాస పథకంలో భాగంగా కడెంలో జమీల్‌కు రూ. 2 లక్షల ద్వారా ఏర్పాటు చేసుకున్న కిరాణా దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... ప్రజలు గుడుంబాపై ఆధారపడకుండా ఇతర మార్గాల ద్వారా ఉపాధి పొందాలని సూచించారు. గతంలో గుడుంబా అమ్మిన వ్యక్తులను మాన్పించేందుకు ప్రభుత్వం ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలు కల్పించడం హర్షణీయమన్నారు. ఇప్పటికే అనేకమంది గుడుంబా తయారీ వదిలి ఇతర పనులు చేసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అబ్కారీశాఖ ఎస్పీ నాగేంద్ర, కడెం సర్పంచ్ చిట్యాల చిన్నయ్య, ఎంపీటీసీ జాడి గంగాధర్, టీఆర్ఎస్ నాయకులు తక్కళ్ల సత్యనారాయణ, భుక్యా బాపురావు, ఆకుల లచ్చన్న, హాశం, నల్లగొండ రాజేశ్వర్ గౌడ్, హసీబ్ పాల్గొన్నారు.

రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

దస్తురాబాద్ (కడెం) : జాతీయ నూనె గింజలు, ఆయిల్‌ఫాం మిషన్ (ఎన్ఎంవోవోపీ)లో భాగంగా వేరుశనగ పంటలు వేసుకున్న రైతులకు రాయితీపై వచ్చిన విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అజ్మీర రేఖానాయక్ సూచించారు. గురువారం ఆమె దస్తురాబాద్ మండలకేంద్రంలో రైతులకు రాయితీ ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వేరుశనగ వేసుకున్న రైతులకు జిప్సం ఎరువులను రాయితీపై అందజేస్తున్నారన్నారు. రూ. 125కే 50 కిలోల బస్తాలను పంపిణీ ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, ఏడీఏ ఇబ్రహింహనీఫ్, ఏఈవో సురేశ్, సర్పంచ్ గంగమణి, ఎంపీటీసీ మల్లేశ్‌రెడ్డి, ఉపసర్పంచ్ కమలాకర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు భూమన్న, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజునాయక్, నాయకులు తక్కళ్ల సత్యనారాయణ, సిర్ప సంతోష్, రాజేశం, రైతులు తదితరులు పాల్గొన్నారు.



దస్తురాబాద్‌లో రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

'అంగన్‌వాడీ'ల పనితీరు అగమ్య గోచరం

ఐసీడీఎస్ జిల్లా పర్యవేక్షకురాలు కస్తాల ప్రేమల



బజార్‌హత్నూర్‌లో స్టాక్ రిజిస్టర్లను పరిశీలిస్తున్న దృశ్యం

బజార్‌హత్నూర్: అంగన్‌వాడీల పనితీరు అగమ్య గోచరంగా తయారైందని ఐసీడీఎస్ జిల్లా పర్యవేక్షకురాలు కస్తాల ప్రేమల అన్నారు. గురువారం మండలంలోని దిగ్నూర్, భోస్రా, గంగాపూర్, దేగామ, జాతర్ల, రాంనగర్, బజార్‌హత్నూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలను బోథ్ ఐసీడీఎస్ సీడీపీవో శ్రీలతతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్లను, కేంద్రాల పనితీరును పరిశీలించారు. చాలా కేంద్రాల్లో వంట చేయడం లేదని, గర్భిణులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందివ్వడం లేదన్నారు. దిగ్నూర్, గంగాపూర్, రాంనగర్‌లోని టీచర్లు, సూపర్‌వైజర్లు గైర్హాజరయ్యారని తెలిపారు. కేంద్రాలపై సూపర్‌వైజర్ల పర్యవేక్షణలేదన్నారు. దేగామ సెంటర్‌లోని టీచరు శాశ్వతంగా కేంద్రంలోనే వసతి ఏర్పాటు చేసుకోవడంపై మండిపడ్డారు. స్టాక్ రిజిస్టర్లలో వైట్‌నర్ వాడుతూ కేంద్రాల్లో నిలువ ఉన్న సరుకులకు పొంతనలేకుండా చేస్తున్నారని గుర్తించామన్నారు. ఇది ఇలాగే కొనసాగితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గైర్హాజరైన టీచర్లకు మెమోలు జారీ చేయడంతో పాటు జీతంలో కోత విధిస్తున్నట్లు సీడీపీవో శ్రీలత చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు హేమలత, పుష్ప, జమున,రుక్మాబాయి పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

ఖానాపూర్: ధ్యానం మనిషికి ప్రశాంతత కల్పిస్తుందని పరమహంస సద్గురు పూలాజీబాబా అన్నారు. గురువారం ఆయన ఖానాపూర్‌లోని రాజీవ్‌నగర్‌లో నిర్మిస్తున్న ధ్యాన మందిరానికి భూమిపూజ చేశారు. మందిర నిర్మాణానికి ఖానాపూర్‌కు చెందిన ఎం. వెంకటమ్మ, ఎం. హరిహర వరప్రసాద్, నర్మదాబాపురావ్ స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా పూలాజీబాబా భక్తులను ద్దేశిమచి మాట్లాడారు. మనిషి తనకు తానుగా పతనం అవుతున్నాడన్నారు. ఈ విపత్తు నుండి మనిషి తనను తాను కాపాడుకోవాలంటే దైవచింతన, ధ్యానాన్ని ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో పూలాజీబాబా భక్తులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న పూలజీబాబా



పాల్గొన్న భక్తులు, విద్యార్థులు

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ముథోల్ : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్‌ను అందించడంతో బోరిగాంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చిత్రపటానికి రైతులు, నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు త్రీఫేజ్ సౌకర్యాన్ని 24 గంటలు కల్పించినందుకు రైతులంతా రుణపడి ఉంటారన్నారు. వీటితోపాటు ప్రభుత్వం వచ్చే మే నెల నుంచి రైతులకు ఎకరానికి రూ.8వేల అందజేయడంతో రైతులు మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షుడు భోజన్న, జాగృతి మండల యూత్ కన్వీనర్ వెంకటేశ్, నాయకులు కేశన్న, గిరి, పోతన్న, పోశెట్టి, రాజేశ్వర్ రైతులు ఉన్నారు.




కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న రైతులు

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



Continue From Dec 30th (2017)

24) **(A):** Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast , mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex , lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true , but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes , diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere
4) Both 1 &2

29) Select the correct option

	II
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5
3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms
4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H2S & CO2 to form carbohydrates , water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO2 into organic acid in night and releasing Co2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure

A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O2 & CO2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
d) Pulmonary Vein	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	**Column II**
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosurria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood

A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin. This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

- కృత్రిమ ఎరువులతోనే పంటల సాగు
- ఆహార ధాన్యాలతో పాటు పండ్ల తోటల పెంపకం
- ఆదర్శంగా నిలుస్తున్న యువ రైతు

సేంద్రియం..
దిగుబడులు ఘనం


సాగవుతున్న పసుపు పంట


సపోట, నిమ్మ చెట్లు


పత్తిపంటను చూపుతున్న మారుతీపటేల్

ఇంద్రవెల్లి : సేంద్రియ ఎరువులతో అన్ని రకాల పంటలను పండిస్తూ ఓ యువరైతు ఆదర్శంగా నిలుస్తున్నాడు. వివిధ రకాల పండ్ల తోటలను సైతం పెంచుతున్న యువ రైతు డోంగ్రే మారుతీ పటేల్ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. తక్కువ ఖర్చుతో పంటలు సాగు చేస్తూ అధిక లాభాలు గడిస్తున్నాడు. తనకున్న సొంత భూమిలో అన్ని రకాల పండ్ల చెట్లను పెంచుతున్నాడు. వివిధ రకాల పంటలను పండిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నాడు. నాలుగైదేళ్లుగా ఆయన సేంద్రియ వ్యవసాయం చేస్తూ మండలంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాడు. రెండెకరాల భూమిలో దానిమ్మ, సపోట, నిమ్మ, అరటి, జామ, బొప్పాయి వంటి పండ్ల మొక్కలను నాటాడు. ఆహారధాన్య పంటలతోపాటు కూరగాయలను పండిస్తున్నాడు. దాదాపు పదెకరాల్లో పత్తి, వేరుశనగ, గోధుమ, కంది, మొక్కజొన్న, జొన్న, పసుపు, మెంతి, కొత్తిమీరన, గడ్డి నువ్వులు, ఎల్లిపాయలు, ఉల్లిగడ్డలు వంటి పంటలను పండిస్తున్నాడు.


తయారు చేస్తున్న వర్మికంపోస్టు ఎరువులు

సేంద్రియ ఎరువుల తయారీ..

తన సొంత వ్యవసాయ భూమిలో సేంద్రియ ఎరువుల తయారీ కోసం రెండు వర్మి కంపోస్టు ట్యాంకులను నిర్మించాడు. తక్కువ ఖర్చులతో వర్మికంపోస్టు ఎరువులను తయారు చేస్తున్నాడు. పశువుల పేడతోపాటు వివిధ రకాల చెత్తను అందులో కలిపి సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నాడు. సాగుచేస్తున్న పంటలకు ఈ సేంద్రియ ఎరువులనే వాడుతూ గణనీయమైన లాభాలు గడిస్తున్నాడు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకుంటున్నాడు.


కొత్తిమీర


రన్నింగ్ రేస్‌లో పాల్గొన్న జిల్లా క్రీడాకారుడు

మాస్టర్స్ అథ్లెటిక్స్ అదుర్స్

- తొలిరోజు ఉత్సాహంగా పోటీలు
- క్రీడాకారులకు అన్ని విధాలా ప్రోత్సాహం : వేణుగోపాలాచారి

రామకృష్ణాపూర్ : మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలో 4వ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు గురువారం పండుగలా ప్రారంభమయ్యాయి. జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే పోటీలకు హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ, పెద్దపల్లి, సిరిసిల్ల, మెదక్, సంగారెడ్డి, వరంగల్, వరంగల్‌రూరల్, కరీంనగర్, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లా నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఢిల్లీలో అధికార ప్రతినిధి ఎస్.వేణుగోపాలాచారి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ నల్లాల ఓదెలు, ఎమ్మెల్సీ పురాణం సతీశ్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రామకృష్ణాపూర్ 4వ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తుండడంతో మండల ప్రజలు, క్రీడాభిమానులు, యువకులు తరలివచ్చారు.


మార్చ్ ఫాస్ట్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఢిల్లీలో అధికార ప్రతినిధి వేణుగోపాలాచారి, విప్ ఓదెలు


క్రీడా కారిణులకు మెడల్స్ అందజేస్తున్న వేణుగోపాలాచారి, విప్ ఓదెలు, ఎమ్మెల్సీ సతీశ్‌కుమార్, ఎమ్మెల్యే చిన్నయ్య



జొన్న.. ఒకప్పుడు తెలంగాణలో సంప్రదాయ పంట. జొన్న రొట్టె, రాగి సంకటి, మక్క గట్కా ఇక్కడి వారి ప్రధాన ఆహారంగా ఉండేది. కాలక్రమేనా వరి సాగు పెరగడం.. చాలా మంది అన్నం తినేందుకే మొగ్గు చూపడంతో రానురాను జొన్నసాగుపై ప్రభావం చూపింది. కానీ, ఇటీవల ప్రజల్లో అవగాహన పెరగడం.. జొన్న, మక్క, గోధుమ, రాగి రొట్టెలు తింటే శరీరానికి అందే పోషకాలతోపాటు, ఆరోగ్యానికి కలిగే లాభాలు తెలియడంతో జనం మళ్లీ రొట్టెలు తినేందుకు ఇష్టపడుతున్నారు. ఇటీవల పెరుగుతున్న అనారోగ్య సమస్యల నుంచి బయట పడేందుకు పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యం. అన్నంతోపాటు రోజూ రొట్టెలను తినడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు. ముఖ్యంగా మధుమేహ వ్యాధి గ్రస్తులకు జొన్న రొట్టెతో అధిక లాభాలు ఉన్నాయి. ఇది ఒంట్లో షుగర్ పెరగకుండా చేయడం తోపాటు అధిక పీచుపదార్థం ఉండడంతో తేలికగా జీర్ణం అవుతుంది.

- ముథోల్

- తగ్గుతున్న సాగు విస్తీర్ణం
- పెరుగుతున్న డిమాండ్



జొన్నసాగు లాభాలు బాగు

జిల్లాలో ఇదివరకు జొన్న సాగు జోరుగా ఉండేది. జొన్న సొప్పను రైతులు పశువులకు ఆహారంగా అందించేవారు. దీంతో గతంలో ఎక్కువ శాతం జొన్న పంట సాగయ్యేది. ఇక ప్రతి ఇంట్లో జొన్న రొట్టెలు చేసుకొని తినేవారు. కానీ రోజురోజుకు సాగు విస్తీర్ణం తగ్గిపోతుంది. పెట్టుబడులకు అనుగుణంగా దిగుబడులు రాకపోవడంతో చాలా మంది రైతులు జొన్న సాగుపై దృష్టి సారించడం లేదు. అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను అందించడంతో పాటు, ప్రభుత్వం జొన్న పంటలపై అవగాహన కల్పిస్తే ఆ పంట సాగుపై దృష్టి సారించే అవకాశం ఉందని రైతులు అంటున్నారు.

మార్కెట్‌లో జొన్న రొట్టెలకు భలే గిరాకీ..

మార్కెట్‌లో జొన్న రొట్టెలకు భలే గిరాకీ పెరిగింది. పట్టణాల్లో జొన్నలు లేకపోవడంతో హోటళ్లలో ఒక్క జొన్న రొట్టెకు రూ. 10 నుంచి 15 వరకు విక్రయిస్తున్నారు. కర్రీ పాయింట్లలో రూ. 10 రొట్టె లభిస్తోంది. చాలా మందికి జొన్న రొట్టె చేయడం రాదు. దీంతో వారు హోటళ్లు, కర్రీ పాయింట్లలో జొన్న రొట్టేలను కొనుగోలు చేస్తున్నారు. దీంతో రొట్టెలకు భలే గిరాకీ ఏర్పడింది.



ఆరోగ్యానికి మేలు..

జొన్న రొట్టెలను ఒకప్పుడు పేద, మధ్య తరగతి ప్రజలు మాత్రమే తీసుకునే వారు. నేడు అన్ని వర్గాల ప్రజలు రొట్టెలను విరివిగా తీసుకుంటున్నారు.
వయస్సు, ప్రాంతంతో పనిలేకుండా చాలా మంది మధుమేహ వ్యాధికి గురవుతున్నారు. ముఖ్యంగా శ్రమజీవుల కంటే ధనికవర్గాల్లో మధుమేహ వ్యాధి కనిపిస్తోంది. జొన్న రొట్టెలను తినాలని డాక్టర్లును సైతం సూచిస్తున్నారు. అతి సులువుగా జీర్ణమయ్యే ఈ జొన్న రొట్టెలు వృద్ధులు, పిల్లలు సైతం ఇష్టపడుతున్నారు.

పెరుగుతున్న ధరలు..

జొన్న సాగు తగ్గిపోవడంతో జొన్నల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. సరైన ఉత్పత్తి లేకపోవడంతో ధరలు అధికంగా పెరగుతున్నాయని వినియోగదారులు అంటున్నారు. గతంలో క్వింటాళ్లకు రూ.1000 నుంచి 1500లోపు వచ్చే జొన్నలు ప్రసుత్తం రూ.3వేల నుంచి రూ.4వేల వరకు మార్కెట్‌లలో విక్రయిస్తున్నారు. ఇదిలాఉండగా అడవి పందుల బెడద, జింకలు, కోతులు ఎక్కువగా నష్టం చేయడంతో రైతులు తక్కువ మొత్తంలో జొన్న పంటలను సాగుచేయాల్సిన దుస్థితి నెలకొంది. జొన్నపంట సాగు విస్తీరణం పెరగాలంటే పందుల బెడదను తొలగించాల్సిన అవరముందని రైతులు పేర్కొంటున్నారు. ప్రసుత్తం జొన్నలు మార్కెట్‌లో దొరకకపోవడంతో పక్కరాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి కొనుగోలు చేసి తీసుకురావాల్సిన పరిస్థితి ఉంది.



జొన్న రొట్టెతోనే ఆరోగ్యానికి మేలు

గ్రామీణ ప్రాంతాల్లో రోజువారి ఆహారంలో జొన్న రొట్టెలను ప్రజలు విరివిరిగా తీసుకుంటారు. పుష్కలమైన పోషకాలతోపాటు ఆరోగ్యాన్ని పెంపొదిండానికి జొన్న రొట్టెలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. జొన్న అంబలి చిన్నపిల్లల నుంచి పండు ముసలి వరకు ఎంతో ఇష్టంతో ఆస్వాధిస్తారు. జొన్నలు ఉండే పోషకాలతో శరీరంలోని చక్కెరను స్థిరంగా ఉంచుతుంది. రక్తపోటు, అధిక బరువుతో బాధపడేవారు ప్రతి రోజు తమ ఆహారంలో జొన్నరొట్టెను తీసుకోవాలి.

- రాజేశ్వర్‌రావు, వైద్యుడు



అడవి జంతువుల నుంచి రక్షణ కల్పించాలి

రైతులు సాగుచేసే పెద్ద జొన్న పంటలకు అధికారులు అడవి జంతువుల నుంచి రక్షణ కల్పిస్తే ప్రతి ఒక్కరూ సాగుపై మక్కువ చూపిస్తారు. దీంతో రైతులను అనుకున్న విధంగా లాభాల బాటలో పయనించే అవకాశాలున్నాయి. అధికారులు ఆ విధంగా చర్యలు చేపట్టాలి.

- తోట్లోల్ల సాయిలు, ముథోల్





ఉదా: A = {1, 2, 3, 4}, n = 3
A ఉపసమితుల సంఖ్య ={Ø, {1}, {2}, {3}, {1, 2}, {2, 3}, {1, 3}, {1, 2, 3}}
A శూన్యేతర ఉపసమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1 = 7$
A క్రమోప సమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1= 7$
A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = $2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి
A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.
ఉదా:
A = {1, 2}
ఉపసమితుల సంఖ్య ={Ø , {1}, {2},{1, 2}}
P(A) = {Ø, {1}, {2}, {1, 2},
గమనిక: n(A) = x అయితే $[n(P(A))] = 2^x$
ఉదా:
n(A) = 2 అయితే $[n(P(A))] = 2^2 = 4$
ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.



తుల్యసమితులు అన్ని సమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి
సునిర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.
- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.
ఉదా:
A= {2, 4, 6, 8}
K= {a, e, i, o, u}
R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. కింది వాటిలో ఏది సమితి?
ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు
బి. కొన్ని వాస్తవ సంఖ్యలు
సి. ఇండియాలోని అందమైన యువకులు
డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు
సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)
1. జాబితా రూపం/రోస్టర్ రూపం
- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:
ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.
A= {a, e, i, o, u} – జాబితా రూపం/ రోస్టర్ రూపం
N = {1, 2, 3, 4, ...} – జాబితా రూపం

2. లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం
- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:
A= {a, e, i, o, u} – జాబితా రూపం
A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం
N = {1, 2, 3, 4, ...}
N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:
- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: X ={1,2,3,4,5}
3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా 3εX గా రాస్తాం.
3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా 6∉X గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)
1. పరిమిత సమితి
- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?
ఎ. A= $\{x/x\varepsilon Z,\ x^2 < 30\}$



బి. K= $\{x/x\varepsilon R,\ x^2 =1\}$
సి. R= {x/xεN, x+1=2}
డి. పైవన్నీ
సమాధానం: డి

2. అపరిమిత సమితి
- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:
N ={1,2,3,4, ...}
Z = {.......-3, -2, -1, 0, 1, 2, 3, ...}
W = {0, 1, 2, 3, ...}

3. శూన్య సమితి
- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:
1. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?
ఎ. {Ø} బి. {0} సి. Ø డి. పైవన్నీ
2. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?
ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}
బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}
సి. R= {x/x εN, x+2=2}
డి. పైవన్నీ
సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. ఏక మూలక సమితి
- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.
ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}
బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}
సి. R= $\{x/x\ \varepsilon N,\ x^2=4\}$
డి. పైవన్నీ
సమాధానం: డి

2. విశ్వసమితి
- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}
A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. సమ సమితులు
- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, Bలను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.
ఉదా-1:
A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}
B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}
C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ
- జాబితారూపం A = {f, o, l, w}
- జాబితారూపం B = {w, o, l, f}
- జాబితారూపం C = {f,o,w,l}

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా-2:
E = {a, e, i, o, u}
F = {ఆంగ్లభాషలోని అచ్చులు}
వివరణ
E = {a, e, i, o, u}, F = {a, e, i, o, u}
E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4} అయితే n(A) =4
1. K = {1, 2, 2, 3, 3, 4} అయితే n(A) =?
సమాధానం: K = {1, 2, 3, 4} = n(A) =4
2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు
1. n(Ø) =
ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం
సమాధానం: ఎ
2. V= {X/X εQ, 0<X<2} అయితే n(V) =?
సమాధానం: n(V) = ∞

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు
1. B = {X/X εN, X+4 = 2} అయితే n(B) =
ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం
సమాధానం: బి

వివరణ
x+4 = 4 N = {1, 2, 3, ...}
0+4 = 4 but 0 ∉N
n(B) = 0

2. C = {X/X εW, X+4 = 4} అయితే n(C) =
ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం
సమాధానం: ఎ

వివరణ
x+4 = 4
0+4 = 4 so that 0εN
w = {0, 1, 2, 3 ....}
n(c) = 1

3. F = {X/X εIR, X2 = 1} అయితే n(F) =
ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞
సమాధానం: బి

వివరణ
F = {x/x εIR, x2 = 1} – లాక్షణిక రూపం
1εIR , 12 = 1 ; -1εIR, (-1)2 = 1
F = {1, -1}
n(F) = 2

4. తుల్య సమితులు
- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.
- అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A~B) తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4}, B = {a,b,c,d} అయితే n(A)=4, n(B) = 4
- n(A)= n(B)
- కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:
- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. ఉప సమితి
- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా B⊂A

ఉదా:
1. A = {1, 2, 3, 4,5, 6}, B = {2, 4, 6}
B⊂A అవుతుంది.
2. B = {2, 4, 6}, B = {2, 4, 6}
B⊂A

గమనిక:
1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.
A⊂A (పరావర్తన ధర్మం)
2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. క్రమోప సమితి
- B⊂A, B≠A అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:
A = {1, 2, 3, 4,5, 6}, B = {1, 3, 5}
B⊂A, B≠A

7. ఉన్నత సమితి
- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా A⊃B అని రాస్తారు.

ఉదా:
1. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3}
B⊃A, B≠A
B, Aకు క్రమోప సమితి.
A, Bకు ఉన్నత సమితి. A⊃B
2. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3, 4}
B⊂A, B=A
B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:
1. A⊂B, B⊂A అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసాష్టవ ధర్మం అంటారు.
2. A⊂B, B⊂C అయితే A⊂C అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.
3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.
i. ఉపసమితుల సంఖ్య $=2^n$
ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య = 2^n-1
iii. క్రమోప సమితుల సంఖ్య = 2^n-1
iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = 2^n-2

విద్యా ప్రమాణాల పెంపునకు పోటీ పడాలి: కలెక్టర్

నిర్మల్ టౌన్: జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయ సంఘాలు పోటీ తత్వంతో పని చేయాలని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్, డైరీని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయులతో జిల్లాలో జరుగుతున్న విద్యా అభివృద్ధి కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీమనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగభూషణ్, లక్ష్మీప్రసాద్‌రెడ్డి, తాళ్ల కిషన్, రవికాంత్, మజీద్, మోహన్‌రెడ్డి, ధర్మరాజ్, రవి, శివప్రసాద్, వినాయక్‌రెడ్డి, నాగరాజ్, గంగాధర్, ప్రవీణ్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులున్నారు.

కలెక్టర్‌కు దళిత నాయకుల కృతజ్ఞతలు

20 ఏళ్లుగా దళితులు ఎదురు చూస్తున్న అంబేద్కర్ భవన నిర్మాణ కల సాకారం కానుంది. పదేళ్ల క్రితం ప్రస్తుత మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అంబేద్కర్ భవనాన్ని మంజూరు చేస్తూ నిధులను సైతం మంజూరు చేయించారు. మారిన రాజకీయాల నేపథ్యంలో ఆ పనులు అక్కడే నిలిచిపోయాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్ర దేవాదాయ, గృహ నిర్మాణ, న్యాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఇక్కడి దళిత సంఘాల నాయకుల విన్నపం మేరకు అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ. రెండు కోట్ల రూపాయలను మంజూరు చేయించారు. స్థల ఎంపికలో ఆలస్యం చోటు చేసుకోవడంతో మంత్రి కలగజేసుకొని భవన నిర్మాణానికి స్థలాన్నికేటాయించారు. ఈ మేరకు కలెక్టర్ ఎం.ప్రశాంతి అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం దళిత సంఘాల నాయకులు స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంబేద్కర్ భవనానికి స్థలాన్ని కేటాయించిన మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రశాంతిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్ ఎలుగు సుధాకర్, ముడుసు సత్యనారాయణ, దళిత సంఘాల నాయకులు ఎ.రాజేశ్వర్, సామెర్ల రాజన్న, బొడ్డు లక్ష్మణ్, ముత్తన్న, సాద విజయశేఖర్, ఆకుల రమేష్, బ్యాగరి ఎల్లయ్య, పి.రాజేశ్వర్, లక్ష్మణ్, కురం గంగన్న, నిగులపు సంజీవ్, గంగారాం పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఉపాధ్యాయులు

కలెక్టర్‌కు వినతిపత్రం

ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న దినసరి ఉద్యోగులకు వేతనాలు పెంచాలని కోరుతూ ఆ సంఘ నాయకులు గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఎం. ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో అవుట్ సోర్సింగ్, పర్మినెంట్ ఉద్యోగులకు ప్రతి నెలా వేతనాలు విడుదల చేయాలని, దినసరి ఉద్యోగులకు యూనిఫాం, ఆడవారికి చీరలు ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు నారాయణ, అధ్యక్షుడు ఖాజానసీరొద్దీన్, జిల్లా కోశాధికారి పి.అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోల వసంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పార్వతి, లింగన్న, రమేశ్ పాల్గొన్నారు.

గురుస్వామికి ఘన సన్మానం



జీ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నిర్మల్ కల్చరల్: జిల్లా కేంద్రంలోని జీ శ్రీనివాస్ గురుస్వామి నిర్మల్ నుంచి శబరిమలకు పాదయాత్ర చేపట్టి తిరిగి నిర్మల్‌కు వచ్చిన సందర్భంగా గురువారం పలువురు అయ్యప్ప భక్తులు సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వామి పాకాల రాంచందర్, లక్కడి జగన్‌మోహన్ రెడ్డి, జైపాల్ తదితరులున్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

నిర్మల్ కల్చరల్ : సాయిదీక్ష సేవా సమితి అధ్యక్షుడు లక్కాడి జగన్మోహన్‌రెడ్డి నివాసంలో జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పడి పూజకు అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భజన సంకీర్తనలను నిర్వహించారు. జేసి శివలింగయ్య, వ్యాపారులు పాల్గొన్నారు.

బుధవార్‌పేట్‌లో....

పట్టణంలోని బుధవార్‌పేట్ ధర్మశాస్త్ర సన్నిధానంలో బుధవారం రాత్రి అయ్యప్ప భక్తులు రమేశ్, విఘ్నేష్ నేతృత్వంలో పడి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు బద్రి శ్రీనివాస్, జిందం గోవర్ధన్, జాప ప్రకాశ్, వై.సాయన్న, వస్త్రాల శివప్రసాద్ పాల్గొన్నారు.

బన్సపల్లిలో..

దిలావర్‌పూర్: బన్సపల్లి గ్రామంలో గురువారం అయ్యప్ప స్వామి సాయన్న ఇంట్లో పడి పూజ నిర్వహించారు. అనంతరం స్వాములకు అన్నదానం నిర్వహించారు. గురు స్వామి శనిగారపు చిన్నయ్య, బీజేపీ నాయకుడు రావులరాంనాథ్ తదితరుల పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న జేసీ శివలింగయ్య తదితరులు

దేవరకోటలో గుజరాతీల పూజలు

నిర్మల్ కల్చరల్ : జిల్లా కేంద్రంలోని దేవరకోట ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో బాగంగా గురువారం గుజరాతీ మహిళలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నిర్మల్ కల్చరల్ : జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం డాక్టర్ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ప్రభాకర్, ప్రిన్సిపాల్ యూసుఫొద్దీన్, వార్డెన్ ఇంతియాజ్, భరత్ ఉన్నారు.

కాల్వ ఆలయం వద్ద ఎన్ఎస్ఎస్ శిబిరం

దిలావర్‌పూర్: మండలంలోని కాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద దిలావర్‌పూర్ ప్రభుత్వం జూనియర్ కళశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇప్ప నర్సారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారి శ్రీ విద్య, ప్రిన్సిపాల్ అలెగ్జాండర్, విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగులు దైవాంశ సంభూతులు



వికలాంగులకు బహుమతులను అందజేస్తున్న డీఆర్‌డీవో

సారంగాపూర్: వికలాంగులు దైవాంశ సంభూతులని డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సారంగాపూర్‌లోని వికలాంగుల పునరావాస కేంద్రంలో నిర్వహించిన పోషకుల సమావేశానికి, బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం వికలాంగుల కోసం ఐకేపీ నిధులతో పునరావాస ఏర్పాటు చేసిందని తెలిపారు. వికలాంగులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధిహామీ పథకంలో వికలాంగులకు కావాల్సిన పనులు, పింఛన్, బస్సుపాసులో రాయితీ కల్పిస్తుందని, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్‌ను కల్పిస్తుందన్నారు. అనంతరం వికలాంగులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం సారంగాపూర్‌లో జరుగుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. మిషన్‌కు సిగ్నల్ లేకపోవడంతో గంటకు పది మందికి మాత్రమే పింఛన్‌ను అందజేస్తున్నామని బీపీఎం తెలిపారు. కార్యక్రమంలో డీపీఎం రవికుమార్, ఎంపీడీవో గుమ్ముల గంగాధర్, ఈవోపీఆర్డీ శేఖర్, ఏపీఎం నర్సయ్య, ఏపీవో తుల రామకృష్ణ, ఫిజియోథెరపిస్టులు కృష్ణమూర్తి, నిరోషా, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక ఎన్ఆర్ఐ పాలసీని అమలు చేయాలి

నిర్మల్ టౌన్: గల్ఫ్ దేశాల్లో మోసపోయిన బాధితులను ఆదుకునేందుకు ప్రత్యేక ఎన్ఆర్ఐ పాలసీని అమలు చేయాలని గల్ఫ్ హక్కుల పోరాట వేదిక నాయకుడు డొనికెని కృష్ణ, గల్ఫ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ ఫంక్షన్‌హాల్‌లో గల్ఫ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్ఫ్ దేశాల్లో రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర మంత్రి కేటీఆర్ గల్ఫ్ బాధితుల సంక్షేమం కోసం రూ.50 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించినా ఇప్పటికీ ఆ సహాయం అందకపోవడంతో బాధిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. గల్ఫ్ దేశాల్లోని మరణించిన వారికి రూ.ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో గల్ఫ్ పోరాట సమితి నాయకులు బస్వంత్‌రెడ్డి, చిన్నయ్య, చాంద్ పాషా, అనురాధ, రమణారావు, గణేశ్, శ్యాంసుందర్, రమేశ్, లింగన్న, అయ్యన్నగారి భూమయ్య, స్వర్ణారెడ్డి, కృష్ణంరాజు, రాజన్న, లక్ష్మణ్ తదితరులున్నారు. టీడీపీ కార్యనిర్వాహణ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని తెలిపారు.



దీక్ష చేస్తున్న గల్ఫ్ పోరాట నాయకులు

అంధుల ఆశాజ్యోతి లూయి బ్రెయిలీ



లూయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

నిర్మల్ కల్చరల్ : పట్టణంలోని విజయ హైస్కూల్‌లో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆడెపు సుధాకర్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. చిన్నతనంలోనే కళ్లు పోగొట్టుకున్న ప్రపంచ అంధులకు బ్రెయిలీ లిపిని తయారు చేశారని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.మురళీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

సోన్: జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం ప్రధానోపాధ్యాయుడు గజ్జారాం బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోగికి యువకుడి రక్త దానం

నిర్మల్ క్రైం : పట్టణంలోని బంగల్‌పేట్‌కు చెందిన దన్నుల లక్ష్మి అనారోగ్యంతో పట్టణంలోని ఏరియా దవాఖానలో చికిత్స పొందుతోంది. వైద్యం కోసం ఆమెకు రక్తం అవసరం అని వైద్యులు తెలిపారు. బ్లడ్ బ్యాంక్‌లో రక్తం అందుబాటులో లేకపోవడంతో గురువారం సామాజిక పరివర్తన మహిళా మండలి సభ్యులకు తెలిపారు. దీంతో పట్టణానికి చెందిన ఈర్షన్ రక్తం అందజేసి రోగి ప్రణాలను కాపాడారు. రోగికి మరో రెండు యూనిట్ల రక్తం అవసరం ఉందని, దాతలు రక్తం ఇవ్వదలచుకుంటే 9676445684 సెల్ నంబర్‌ను పంప్రదించాలని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో రోగికి రక్తదానం చేసిన ఈర్షన్‌ను రక్తదానానికి కృషి చేసిన మహిళా సంఘ అధ్యక్షురాలు నిర్మలను కుటుంబీకులు, వైద్యులు అభినందించారు.

పశుసంపద పెంపునకు కృషి

సారంగాపూర్: ప్రభుత్వం పశుసంపదకు ఎనలేని కృషి చేస్తోందని జిల్లా పశుసంవర్ధశాఖ అధికారి డాక్టర్ గజ్జారాం అన్నారు. గురువారం సారంగాపూర్ మండలంలోని మల్లక్‌చించోలిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండేందుకు ముందస్తుగా ప్రభుత్వం గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. రైతులు పశువులకు టీకాలు వేయించకపోడంతో వైరల్ వ్యాధులు వచ్చి గిట్టలు పాడయిపోతాయని చెప్పారు. గ్రామంలో 840 పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ్‌మహ్మద్, అడెల్లి పోచమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి నారాయణరెడ్డి, పశువైద్యాధికారులు ముఖ్తార్, జమీల్‌హైమద్, సర్పంచ్ చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



పశువులకు టీకాలు వేస్తున్న అధికారులు, నాయకులు

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

ఒసారూరల్ : ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. గోపాల్‌రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మండలంలోని ఎగ్గాం గ్రామంలో నిర్వహిస్తున్న శీతాకాల శిబిరం గురువారం ముగిసింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గ్రామంలో వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, నీటి వృథా పోనివ్వకుండా చర్యలు చేపట్టేలా గ్రామస్తులకు అవగాహన కల్పించడం విశేషమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘునాథ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శివనాగశ్రీను, సర్పంచి నవీన, ఎంపీటీసీ రాజుబాయి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, అధ్యాపకులు దండు స్వామి, రాజీరు, దాస్, సుధాకర్, పిండిగ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి

లోకేశ్వరం : మండలంలో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తానని ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదింటి ఆడపిల్లలకు ఈ పథకం ద్వారా అండగా నిలుస్తోందన్నారు. రానున్న రోజుల్లో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల బడ్జెట్‌ను పెంచేందుకు అవకాశముందన్నారు. అలాగే వచ్చే బడ్జెట్‌లో అర్లి ఎక్స్ రోడ్ నుంచి ముథోల్ వరకు డబుల్ రోడ్ పనులతో పాటు అర్లి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. మజీద్ ఇమామ్‌లకు చెక్కులను పంపిణీ చేశారు. మోడెం గ్రామానికి చెందిన రమేశ్ అనే వ్యక్తికి మంజూరైన రూ. 36వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంటాల లక్ష్మి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్‌రావు, సర్పంచులు రాజేశ్వర్, దడిగే రాజేశ్వర్, ఎంపీటీసీలు కండెల అశోక్, తహసీల్దార్ లోకేశ్వర్‌రావు, ఎంపీడీవో మోహన్‌రెడ్డి, నాయకులు మెండె శ్రీధర్, సురేశ్‌బాబు, సాగర్, సాయన్న, శంకర్‌గౌడ్, బీంరావు, గంగాధర్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

బాధితురాలికి బీమా చెక్కు అందజేత


పంచశీలకు చెక్కును అందజేస్తున్న మ్యాక్స్ సిబ్బంది

తానూర్ : మండల కేంద్రంలోని మ్యాక్స్ కార్యాలయంలో గురువారం వడ్గాం గ్రామానికి చెందిన మద్నూర్ పంచశీలకు మంజూరైన రూ. 25వేల బీమా చెక్కును మ్యాక్స్ అధికారులు అందజేశారు. పంచశీల భర్త మద్నూర్ పోతాజీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. బీమా మంజూరైనట్లు తెలిపారు. మ్యాక్స్ అధ్యక్షురాలు చిప్పవార్ లక్ష్మీబాయి, ఐఎఫ్ఈడీ రాజశేఖర్, కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఫెడరేషన్ అధ్యక్షులు భోజాబాయి, సీఈవో ధర్మేంధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి


రాస్తారోకో చేస్తున్న దళితులు

లోకేశ్వరం : మహారాష్ట్రలోని పుణె జిల్లాలో ఉన్న బీమా కోరేగాంలో దళితులపై కొందరు దుండగులు దాడి చేయడం అమానుషమని, దోషులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని మండల అంబేద్కర్ సంఘం, బీఎస్పీ ఆధ్వర్యంలో తహసీల్దార్ లోకేశ్వర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దిగంబర్, మాజీ సర్పంచి గంగన్న, మాజీ ఎంపీటీసీ సాయన్న, పిప్రి గంగన్న, గంగాధర్, ప్రభాకర్, రాజు, సురేశ్, సాయన్న, శ్రీనివాస్, బీఎస్పీ మండలాధ్యక్షుడు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల రాస్తారోకో

బాసర : బైంసా–నిజామాబాద్ రహదారిపై మండలంలోని టాక్లి గ్రామం వద్ద గురువారం దళితులు రాస్తారోకోకు దిగారు. మహారాష్ట్రలోని బీమా కోరేగాం గ్రామంలో దళితులపై దాడులకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రాస్తారోకోతో సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్సై మహేశ్ సంఘటన స్థలానికి చేరుకొని రాస్తారోకోను విరమింపజేశారు.


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దళిత సంఘాల నాయకులు

12న ముగ్గుల పోటీలు

బైంసా, నమస్తే తెలంగాణ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అనుసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 12న పట్టణంలోని నర్సింహా కల్యాణ మండపంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధి హొండి రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో విద్యార్థినీ, గృహిణులు పాల్గొనేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రథమ బహుమతి రూ. 5100, ద్వితీయ బహుమతి రూ. 4100, తృతీయ బహుమతి 3100 అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 10వ తేదీలోపు 9951123394 నంబర్‌కు కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. బహుమతులను ట్రస్ట్ చైర్మన్ రామారావు పటేల్ చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందన్నారు.

నేడు మొగిలిలో బోనాల పండుగ

తానూర్ : మండలంలోని మొగిలి గ్రామంలో ఉన్న మహాలక్ష్మి ఆలయంలో శుక్రవారం బోనాల పండుగ గ్రామస్తులు తెలిపారు. ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకొని రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయని పేర్కొన్నారు. శనివారం గ్రామంలో జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర సందర్భంగా కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నామని, మల్లయోధులకు బహుమతులు ప్రధానం చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న రమాదేవి

కుంటాల : మండలంలోని సూర్యాపూర్ గ్రామానికి చెందిన కుబీర్ గంగుబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా.. బాధిత కుటుంబాన్ని గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి పరామర్శించారు. గంగుబాయి మృతికి ఉన్న కారణాలను ఆమె కుమారుడు రాజన్నను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. మండల బాధ్యుడు గజేందర్, నాయకులు ఆసిఫ్ ఖాన్, దేవిదాస్, సాదు ప్రభాకర్, రవి, సోమ సత్తయ్య, నారాయణ, శేఖర్, చాట్ల సాయన్న తదితరులున్నారు.

శబరికి తరలిన అయ్యప్ప భక్తులు


శబరిమలైకి వెళ్తున్న అయ్యప్ప మాలధారులు

కుంటాల : మండలంలోని కల్లూర్‌కు చెందిన అయ్యప్ప భక్తులు గురువారం కేరళ రాష్ట్రంలోని శబరిమలైకు పయనమయ్యారు. గురుస్వాములు రాజేందర్‌రెడ్డి, నటరాజ్, రజనీకాంత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి హనుమాన్ ఆలయం వద్ద ఇరుముడులు కట్టుకొని శబరికి వెళ్లారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మాలధారులను భక్తి శ్రద్ధలతో సాగనంపారు.

ఆవాసానికి విద్యార్థుల విరాళం


ఆవాసానికి విరాళం అందజేస్తున్న విద్యార్థులు

బైంసా, నమస్తే తెలంగాణ : కుంటాల మండలం కల్లూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పోగు చేసిన రూ. 3వేలను గురువారం పట్టణంలోని వివేకానంద ఆవాసానికి విరాళంగా అందజేశారు. విద్యార్థులంతా రూ. 3వేల నగదును పోగు చేశారు. ఈ నగదును అనాథ ఆవాసానికి ఇచ్చేందుకు ఉపాధ్యాయుల సహకారం పొందారు. ఉపాధ్యాయులతో కలిసి ఆవాసం నిర్వాహకులకు అందజేశారు. ఆవాసానికి విరాళం అందించిన విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆవాసం నిర్వాహకులు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ముథోల్ జడ్పీటీసీ


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జడ్పీటీసీ లక్ష్మి

ముథోల్: జడ్పీటీసీ లక్ష్మీనర్సాగౌడ్ కలెక్టర్ ప్రశాంతిని గురువారం కలిశారు. ఈ సందర్భంగా ముథోల్ , బాసర మండలాల్లోన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. ముథోల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆత్మస్వరూప్ తదితరులు ఉన్నారు.

తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లు విడుదల చేస్తున్న ఎస్సై, ఉపాధ్యాయులు

కుంటాల : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో గురువారం కుంటాలలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్సై యూనిస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, కార్యాలయ కార్యదర్శి ముత్యం, సంస్కృతిక కార్యదర్శి తాటి గంగాదాస్, నాయకులు సుధాకర్, సురేందర్, గంగన్న, వెంకటరమణ, దుర్గా, భాస్కర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System
11.00, 2.15, 6.00, 9.15PM

మహాలక్ష్మి కాంప్లెక్స్- కొత్తపేట 11,15AM	గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి- టోలిచౌకి 11.00AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి- ఆబిడ్స్ 11,30 AM	రాఘవేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- ఉప్పల్ 11.15 AM	

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM

పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి- షాద్‌నగర్	కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి- జనగాం
తిరుమల 70 ఎంఎం ఎ/సి- నిర్మల్	శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి- మంచిర్యాల	శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి- తాండూర్
నర్తకి 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం	

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

జిపిఆర్-కూకట్‌పల్లి 4.20	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30	సినీప్లానెట్ - కొంపల్లి 1.30
M CUBE - అత్తాపూర్ 1.30	సినీటౌన్ - మియాపూర్ 9.15
	ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30

ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00	జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM	జ్యోతి - ఐడిపి బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00	విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
	శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

మరియు మీ అభిమాన థియేటర్లలలో.... ASIAN ENTERPRISES

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System
11.00, 2.15, 5.45, 9.15

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00	పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM	సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM	సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM	రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM	పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM	టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM	సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM	M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM	బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM	విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM	తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM	జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM	మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM	షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM			సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM	శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
			మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45	ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
				ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00	స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00	కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15		విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15		అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రాజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ -నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివే - కొప్పల్
అపర్ణ- మాన్వి

ఆమెకే ఎందుకు..?



■ కు.ని. శస్త్ర చికిత్సలతో ఆడవారికి కడుపు కోతలు

■ వెసెక్టమిపై పురుషుల్లో కొరవడిన అవగాహన

భైంసా, నమస్తే తెలంగాణ : దేశం పురోగతి సాధించకపోవడానికి జనాభానే కారణమని అన్ని సర్వేలు నిర్ధారించాయి. పెరుగుతున్న జనాభాను అరికట్టేందుకు మహిళలకు శస్త్ర చికిత్సలతో పాటు మగవారికి వెసెక్టమి చికిత్సలు చేయించుకోవాలని అవగాహన కల్పిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. అందుకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం జనాభా నియంత్రణపై దృష్టి సారించాయి. ఒక్కరు లేదా ఇద్దరు చాలంటూ దంపతులను కుంటుబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించుకోవాలని విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ జిల్లాలో మహిళలకే కడుపు కోత తప్పడంలేదు. పురుషులు వెసెక్టమి శస్త్ర చికిత్సలపై ఆసక్తి చూపడం లేదు. భైంసా డివిజన్‌లో ఏప్రిల్ నుంచి జనవరి వరకు 500కు పైగా ట్యూబెక్టమి ద్వారా మాత్రమే కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగాయి. ప్రభుత్వం ఇటీవల అమ్మ ఒడి, కేసీఆర్ కిట్ పథకాలను ప్రవేశ పెట్టి సాధారణ కాన్పులకు ప్రాధాన్యత ఇస్తుండడంతో ట్యూబెక్టమి శస్త్ర చికిత్సలు ఊహించని విధంగా పెరిగాయి. కానీ వెసెక్టమి చికిత్సల కోసం పురుషులు మొగ్గు చూపకపోవడం గమనార్హం. పురుషులు వెసెక్టెమి చేయించుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిసినా జిల్లాలో అత్యధికంగా ఆడవారికే కడుపు కోతలు భరించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. గతేడాది కు.ని. గణాంకాలు సైతం ఇదే అంశాన్ని స్పష్టం చేస్తున్నారు. మహిళల శస్త్ర చికిత్సల్లో పురుషులు ఒక శాతం కూడా నమోదు చేయకపోవడం గమనార్హం. ప్రభుత్వ దవాఖానల్లో మహిళలకు ప్రతి సంవత్సరం ట్యూబెక్టమికి సంబంధించి లక్ష్యాలను నిర్దేశించుకొని బటన్ ఓల్ విధానంలో శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నారు.



అపోహతో ముందుకు రాని పురుషులు

పురుషులు వెసెక్టమి చేయించుకుంటే వారి ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని అపోహ గ్రామీణుల్లో నెలకొంది. వారిలో లైంగిక సామర్థ్యం తగ్గుతుందని అభిప్రాయం గ్రామీణ ప్రజల్లో ఉంది. నేటి ఆధునిక వైద్య విధానంలో అనూహ్య మార్పులు వచ్చాయి. పురుషులు వెసెక్టమి చేయించుకుంటే అదే రోజు ఇంటికి వెళ్లిపోవచ్చు. మరుసటి రోజు నుంచి యథావిధిగా వారి వ్యవహారాలు చక్కదిద్దుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. గతంలో వెసెక్టమికి కోతలు, కుట్లు ఉండేవి. ఇప్పుడు అవి లేకుండానే నాన్ స్కాల్‌పెల్ వెసెక్టమి పద్ధతిలో కు.ని. నిర్వహిస్తున్నారు. ఆడ వారికి ట్యూబెక్టమి చేస్తే మొదటి వారం అధికంగా, తర్వాత స్వల్పంగా విశ్రాంతి అవసరం ఉంటుంది. మగ వారు వెసెక్టమి చేయించుకోవడంతో జీవిత భాగస్వామికి ఇదో కానుకగా భావించొచ్చు.

నేటి నుంచి గ్రామాల్లో ఉపాధి సామాజిక తనిఖీలు

కుంటాల : మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులపై శుక్రవారం నుంచి క్షేత్ర స్థాయి సామాజిక తనిఖీలు చేపట్టనున్నట్లు ఏపీవో శివలింగం తెలిపారు. జనవరి 2017 నుంచి నవంబర్ వరకు రూ. 3 కోట్ల 69లక్షల వ్యయంతో చేపట్టిన ఉపాధి హామీ పనులపై గ్రామాల వారిగా తనిఖీ బృందాలు వివరాలను సేకరించనున్నట్లు చెప్పారు. 18 మంది వీఎస్ఏలు, 8 మంది డీఆర్‌పీలు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాలను సేకరించిన అనంతరం ప్రజా వేదికలో నివేదికల వివరాలను బహిర్గతం చేయనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ కూలీలు, ప్రజలు తనిఖీ బృందాలకు సహకరించాలని కోరారు.

24 గంటలు విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ముథోల్ : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను అందిస్తోందని దానిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ లక్ష్మీనర్సాగౌడ్ అన్నారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ 24 గంటల కరెంట్ ను ఇస్తున్న సీఎంకు బాసర, ముథోల్ రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులు అవసరమైన సమయాల్లో మోటార్లను వేసుకోవాలని సూచించారు. నీటిని వృథా చేస్తే భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. దీనిని ఆయా మండలాల్లోన్ని సర్పంచులు రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వీటితోపాటు రైతుల ఆటోస్టార్టర్లను తొలగించాలని సూచించారు.

గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలి

భైంసారూరల్ : అనేక మంది మహిళలను బలవంతంగా లోబర్చుకున్న గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలని ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హరిత డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థలో పని చేస్తున్న అనేక మంది మహిళలు గజల్ శ్రీనివాస్ దాష్టీకానికి బలయ్యారన్నారు. ఉపాధి కోసం తన దగ్గర పని చేసే మహిళ వీడియో ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ కొంత మంది శ్రీనివాస్‌ను బలపర్చడం దారుణమన్నారు. ధైర్యంగా శ్రీనివాస్‌పై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మహిళకు రక్షణ కల్పించాలన్నారు. ఇలాంటి సంస్థలపై నిఘా పెంచాలని కోరారు.

నేడు నూతన భవనం ప్రారంభం

తానూర్ : మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన హంగిర్గా సొసైటీ కార్యాలయ భవనాన్ని శుక్రవారం ప్రారంభించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ నారాయణ్‌రావు పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కల్లూర్ సాయిబాబా ఆలయంలో పోటెత్తిన భక్తజనం





సాయిబాబాను పూలతో అలంకరించిన వేద పండితులు, హారతిలో పాల్గొన్న భక్తులు

కుంటాల : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కల్లూర్ సాయిబాబా ఆలయానికి గురువారం భక్తులు పోటెత్తారు. పలువురు భక్తులు కాలినడకన ఆలయానికి వచ్చారు. బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ తీర్థప్రసాదాలను అందజేసి అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు బాబాను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

గ్రామాల అభివృద్ధే సర్కారు ధ్యేయం



భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసారూరల్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో గురువారం ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న వైకుంఠధామం అభివృద్ధి పనులను భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. శ్మశాన వాటికలను అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించారన్నారు. వైకుంఠధామంలో ప్రజలకు తాగునీరు, మరుగుదొడ్లు, స్నానపు గదులతో పాటు రెండు శవ దహన షెడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్మాణాలు పూర్తయితే శ్మశాన వాటికల్లో ఎలాంటి ఇబ్బందులు, సమస్య ఉండవని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిరాం, సర్పంచి లక్ష్మి, ఎంపీటీసీ నర్సారెడ్డి, నాయకులు గౌర శ్రీనివాస్, ముత్యంరెడ్డి, రాంకుమార్, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌ను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు

కుంటాల : స్థానిక ఆదర్శ పాఠశాలను గురువారం అభ్యాసనాభివృద్ధి రాష్ట్ర పరిశీలకులు అశోక్‌రెడ్డి, శ్రీనివాస్ పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న అభ్యాసనాభివృద్ధి, బోధన అంశాలు, విద్యాభివృద్ధిపై తీసుకుంటున్న చర్యలను ప్రిన్సిపాల్ శ్రీనివాసప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు వినూత్న రీతిలో జరుగుతున్న బోధనల తీరు తెన్నులను పరిశీలించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.



ఆదర్శ పాఠశాలలో వివరాలు సేకరిస్తున్న పరిశీలన అధికారులు

కేంద్ర బృందం పర్యటన

భైంసా, నమస్తే తెలంగాణ : మున్సిపాల్టీలో స్వచ్ఛతపై సమరం జరుగుతోంది. స్వచ్ఛభారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 'స్వచ్ఛ సర్వేక్షణ్' పేరుతో బల్దియాలకు అవార్డు ప్రకటించింది. ఇందులో భాగంగా గురువారం భైంసా మున్సిపాల్టీకి కేంద్ర బృందం వచ్చి వాటిని పరిశీలించింది. మొదటి రోజు వారు పని చేసిన రికార్డులను పరిశీలించారు. మూడు రోజుల పాటు ఇక్కడనే ఉండి పట్టణంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడుతామని నివేదికల ఆధారంగానే మార్కులు కేటాయించనున్నట్లు వారు తెలిపారు. కేంద్ర బృందం అధికారి ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్ జయరాజ్, డీఈ వెంకట శేషయ్య, స్వచ్ఛ సర్వేక్షణ్ అంబాసిడర్ తేజస్విని, సిబ్బంది ఉన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

సారంగాపూర్: మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయంలో గురువారం పీఆర్‌టీయూ నాయకులు ఆ సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు తోట శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి సతీష్‌కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పద్మనాభగౌడ్, చంద్రప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోశెట్టి, మహిపాల్‌రెడ్డి, సంజీవ్‌రావ్, కూనపోశెట్టి, రాష్ట్ర కార్యదర్శులు లింగన్న, కృష్ణ, భూమేష్, రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్కాగౌడ్, కార్యదర్శి జగదీశ్వర్, నాయకులు అనుముల రఘునాథ్, శ్రీధర్‌బాబులు పాల్గొన్నారు.

కళాకారులకు 'ఇన్సూరెన్సు పాలసీల' పంపిణీ



పాలసీ పత్రాలను అందుకుంటున్న కళాకారులు

నిర్మల్ కల్చరల్ : జానపద కళాకారుల సంఘం సభ్యులు జిల్లాకు చెందిన దాదాపు 300 మంది కళాకారులకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో గురువారం శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు కె.వి. రమణా చారి చేతుల మీదుగా జీవిత బీమా పాలసీలను అందజేశారు. కళాకారుల అభ్యున్నతి కోసం సంఘం ఎంతో కృషి చేస్తోందని సంఘం అధ్యక్షురాలు రజిత అన్నారు. కళాకారులకు బస్‌పాస్‌లు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, మూడువేల పింఛన్ అందించాలని కోరగా స్వామి గౌడ్ కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

జిల్లా అధికారులకు సన్మానం



డీఆర్‌డీవోను సన్మానిస్తున్న అధికారులు



మాణిక్‌రావును సన్మానిస్తున్న దృశ్యం

సారంగాపూర్: శ్రీనిధి రుణాల సక్రమంగా పంపిణీ చేసినందుకుగాను రాష్ట్రంలో ఉత్తమ అవార్డును తీసుకున్నందుకు గురువారం డీఆర్‌డీవో వెంకటేశ్వర్లును మండల ప్రజాపరిషత్ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి బోకేను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గుమ్ముల గంగాధర్, ఈవోపీఆర్డీ శేఖర్, ఏపీవో తులరామకృష్ణ, ఏపీఎం నర్సయ్య, ఉపాధిహామీ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఈడీకి..

నిర్మల్ టౌన్: జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఈడీగా బాధ్యతలు చేపట్టిన మాణిక్‌రావును దళిత సంఘాల నాయకులు గురువారం కార్యాలయంలో అభినందించారు. అలాగే జిల్లా అభివృద్ధి సంక్షేమ శాఖాధికారిగా అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేందుకు సహకరించిన బాలసురేందర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలుగు సుధాకర్, ముడుసు సత్యనారాయణ, దళిత సంఘాల నాయకులు ఎ.రాజేశ్వర్, సామెర్ల రాజన్న, బొడ్డు లక్ష్మణ్, ముత్తన్న, సాద విజయశేఖర్, ఆకుల రమేష్, బ్యాగరి ఎల్లయ్య, పి.రాజేశ్వర్, లక్ష్మణ్, కురం గంగన్న, నిగులపు సంజీవ్, గంగారాం పాల్గొన్నారు.

'పది'లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి



దిలావర్‌పూర్ సర్కారు దవఖానలోకి వెళ్తున్న కలెక్టర్ ప్రశాంతి

సోన్ : ఈ ఏడాది పదిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే కార్యచరణను అమలు చేయాలని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. నిర్మల్ మండలం మంజులాపూర్ గ్రామంలో జడ్పీఎస్‌ఎస్ గురువారం తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ విద్యాబోధన అంశాలను అడిగి తెలుసుకున్నారు. సిలబస్ పూర్తిపై ఆరా తీశారు. ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించి అన్ని విషయాల్లో విద్యార్థుల్లో పట్టు సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఐదేళ్లుగా పాఠశాలలో మంచి ఫలితాలు వస్తున్నాయని ఉపాధ్యాయులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సంవత్సరం అదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ...

ప్రభుత్వం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలపై నిరంతరంగా పర్యవేక్షణ కొనసాగిస్తామని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. మంజులాపూర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఆమె విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్య, అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న సౌకర్యాలు, ఇతర అంశాలపై సంబంధిత అంగన్‌వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్..

దిలావర్‌పూర్ : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఉదయం 9 గంటలకు కలెక్టర్ ప్రశాంతిని తనిఖీ చేశారు. దవాఖానలో సిబ్బంది లేక పోవడంతో వాచ్‌మన్‌ను ఆరా తీశారు. డాక్టర్లు ఎప్పుడు వస్తారని అడిగి తెలుకున్నారు. హాజరు పట్టికను పరిశీలించి తన సెల్‌ఫోన్లో సిబ్బంది వివరాలను పొందుపర్చుకున్నారు. దవాఖానకు వచ్చిన రోగులను పలకరించి డాక్టర్లు సమయానికి వస్తున్నారా అని అడిగి తెలుకున్నారు. అనంతరం పక్కనే ఉన్న సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. భోజనాన్ని పరిశీలించారు. కలెక్టర్ తనిఖీ చేసిన సమయంలో బీసీ, ఎస్సీ వసతి గృహాల్లో సంక్షేమాధికారులు ఎవరూ లేకపోవడంతో సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుకున్నారు. భోజనం బాగుంటుందా.. మీ సార్లు రోజూ వస్తున్నారా.. అని ఆరా తీశారు. బాగా చదువుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ కాంత్రిరెడ్డి తదితరులు ఉన్నారు.

సమష్టి సహకారంతో పేద విద్యార్థులకు న్యాయం

- గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యనందించడం లక్ష్యం
- సినీహీరో ప్రిన్స్
- 4కే రన్‌లో పాల్గొన్న నటుడు

దస్తురాబాద్ (కడెం) : గ్రామీణ్ సపోర్టు ఫౌండేషన్, దస్తురాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో దస్తురాబాద్ మండలం గొండుగూడెం గ్రామానికి చెందిన పేద విద్యార్థులకు సౌకర్యాలతో పాటు, విద్య అందించేందుకు ముందుకు వచ్చిన ఫౌండేషన్, పోలీసుల సహకారం మరువలేనిదని ప్రముఖ సినీహీరో ప్రిన్స్ అన్నారు. గురువారం 4కే రన్ కార్యక్రమానికి హాజరైన ప్రిన్స్‌కు విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు, యువకులు ఘన స్వాగతం పలికారు. దస్తురాబాద్ పోలీస్ వారి సహాయ సహకారాలతో గ్రామీణ సపోర్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో మొదటి సారిగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి సినీహీరో హాజరుకావడంతో ప్రజలు, యువకులు, విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు భారీగా హాజరయ్యారు. మొదట బస్టాండ్ వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు. డప్పుచప్పుల మధ్య, విద్యార్థుల నృత్యాలతో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న గ్రంథాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం నూతన గ్రంథాలయాన్ని హీరో ప్రిన్స్, డీఈవో ప్రణీత, ఫౌడేషన్ అధ్యక్షుడు కడారి నరేశ్, ఎస్సై శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ప్రారంభమైన 4కే రన్ మండలంలోని గొండుగూడ వరకు చేరుకుంది. గొండుగూడలో ప్రిన్స్‌కు గిరిజన సంప్రదాయమైన గుస్సాడీ నృత్యంతో ఘన స్వాగతం పలికారు. గ్రామాన్ని సందర్శించి గిరిజనులతో మాట్లాడారు. వారి సమస్యలను, జీవన స్థితిగతులను తెలుసుకున్నారు. నేటికి చదువు అంటే తెలియని ఆ గ్రామానికి ఫౌండేషన్ సభ్యులు, పోలీసులు గుర్తించి వారికి దాతల సహకారంతో రోడ్డు సౌకర్యం కల్పించడం, చదువుకు అవసరమైన దుస్తులు, పుస్తకాలు కొనుగోలు చేసి ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పేద విద్యార్థులకు పాఠశాల దుస్తులను, విద్యకు అవసరమైన సామగ్రిని ఆయన చేతుల మీదుగా అందజేశారు. గ్రామానికి వెళ్లేందుకు రోడ్డుకు భూమిని విరాళంగా అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అక్కడి నుంచి తిరిగి 4కే రన్‌ను దస్తురాబాద్ వరకు కొనసాగించారు. అనంతరం దస్తురాబాద్ మండలకేంద్రంలోని కేరళ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. హీరో ప్రిన్స్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కోసం ఇంత దూరం రావడం సంతోషంగా ఉందన్నారు. పల్లె ప్రాంతాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఫౌండేషన్ అధ్యక్షుడు కడారి నరేశ్, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడి పల్లె అందాలు ఎంతో ఆహ్లాదంగా ఉన్నాయని, రానున్న రోజుల్లో తన సినిమాల కోసం కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించే ప్రణాళిక చేస్తామన్నారు. నా కోసం ఎదురు చూస్తూ, ఇక్కడికి వచ్చిన ప్రజలకు, నా సినిమాలకు ఆదరిస్తున్న ప్రేక్షకులకు రుణపడి ఉంటానన్నారు. డీఈవో ప్రణీత మాట్లాడుతూ గ్రామీణ్ సపోర్టు ఫౌండేషన్ సభ్యులు, పోలీసులు ముందుకు వచ్చి వారికి రోడ్డు సౌకర్యంతో పాటు, పేద విద్యార్థుల అవసరమైన దుస్తులను పంపిణీ చేయడం, గ్రామంలో తాగునీటి సౌకర్యం కల్పించడం హర్షణీయమన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. మాట్లాడే బొమ్మతో ఉపాధ్యాయుడు నల్ల రాంరెడ్డి పలు సామాజిక అంశాలపై ప్రదర్శనలు చేశారు. హీరో ప్రిన్స్‌తో ఫొటోలు, సెల్ఫీలు తీసుకోవడానికి యువత ఉత్సాహం చూపించారు. కార్యక్రమంలో సర్పంచి గాజర్ల గంగమణి, ఎంపీటీసీ వర్థెల్లి మల్లేశ్‌రెడ్డి, ఉపసర్పంచి కమలాకర్‌గౌడ్, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోట వేణు, గ్రామీణ్ సపోర్టు ఫౌండేషన్ సభ్యుడు శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో ర్యాలీగా వెళ్తున్న సినీహీరో ప్రిన్స్



ప్రిన్స్‌కు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు



గ్రంథాలయంలో కంప్యూటర్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్స్, డీఈవో ప్రణీత



విద్యార్థినికి దుస్తులు అందజేస్తున్న దృశ్యం